
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
కృష్ణా జిల్లా వార్తలు
ఆదివారం 17 ఆగస్టు 2025



ఉట్టిపడిన వేడుక

జిల్లావ్యాప్తంగా శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిలిపి కృష్ణులు, చిన్నారి రాధమ్మల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. వేడుకల అనంతరం ఉట్టికొట్టి సంబరాలు చేసుకున్నారు.





నిమ్మకూరులోని ఓ కళాశాలలో బురదలో ఉట్టికొడుతూ సంబరాలు



చల్లపల్లి ఆర్టీసీ బస్సులో ప్రయాణికులతో కలిసి కూటమి నేతల విజయ సూచిక

హ్యాపీ జర్నీ

ఉచిత బస్సు ప్రయాణానికి విశేష స్పందన

- ఆర్టీసీ బస్సుల్లో భారీగా రాకపోకలు
- సెలవు రోజైనా తగ్గని ఆక్యుపెన్సీ
- విజయవాడ సబర్బన్‌లో 36 వేల మంది ప్రయాణం
- ఆర్థికంగా లబ్ధి చేకూరిందన్న మగువలు

స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణానికి రెండోరోజు విశేష స్పందన లభించింది. శనివారం సెలవు రోజు అయినప్పటికీ భారీస్థాయిలో మహిళలు బస్సుల్లో ప్రయాణించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా బస్సులు మగువలతో కళకళలాడాయి. విజయవాడ సబర్బన్ పరిధిలో ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు మొత్తం 36,347 మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడం విశేషం.

8



అమ్మను చూడటానికి వెళ్తున్నాం..

అమ్మకు ఆరోగ్యం బాగోకపోవటంతో చూసి వచ్చేందుకు మా అమ్మాయి భవిష్యతో కలిసి ఉయ్యూరు వెళ్తున్నా. మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుంది. సామాన్య, పేద వర్గాలకు ప్రయోజనకరంగా ఉంది. డబ్బు ఆదా అవుతుంది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

- పెనుమత్స నాగకుమారి, పాగోలు

సమస్యల స్టేడియం

కలగానే మచిలీపట్నంలో క్రీడా స్టేడియం నిర్మాణం

రూ.37 కోట్ల అంచనాతో 2018లో టీడీపీ ప్రభుత్వం శంకుస్థాపన

మచిలీపట్నంలో క్రీడా స్టేడియం కలగానే మిగిలిపోయింది. 2018 జూన్‌లో నాటి టీడీపీ ప్రభుత్వం స్థానిక గోసంఘం వద్ద స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిలిపివేసింది. కాంట్రాక్టర్‌ను వెళ్లగొట్టింది. కూటమి ప్రభుత్వ హయాంలోనైనా ఈ స్టేడియం నిర్మాణం పూర్తిచేయాలని బందరువాసులు కోరుతున్నారు.

- వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిలిపివేత
- కాంట్రాక్టర్‌ను తరిమేసిన వైసీపీ నాయకులు
- స్టేడియం నిర్మాణ స్థలం మెడికల్ స్టోర్‌కు కేటాయింపు
- వైసీపీ అనుచరుల ఆధీనంలోకి మిగతా స్థలం
- రేకుల షెడ్లు ఏర్పాటుచేసి ఆక్రమణ
- కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ చిగురిస్తున్న ఆశలు



ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : మచిలీపట్నంలో క్రీడా స్టేడియం నిర్మాణంపై వైసీపీ, టీడీపీ మధ్య ప్రచ్ఛన్నయుద్ధమే నడిచింది. 2018కు ముందు టీడీపీ ప్రభుత్వం మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి-65 పక్కనే కుమ్మరిగూడెం సమీపంలోని 25 ఎకరాల ప్రభుత్వ భూమిలో స్టేడియం నిర్మించాలని ప్రతిపాదించింది. భారత క్రికెట్ మాజీ కెప్టెన్ అనిల్‌కుంబ్లేను మచిలీపట్నం తీసుకొచ్చిన నాటి క్రీడలు, న్యాయశాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేయించారు. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి పక్కనే స్టేడియం నిర్మాణాన్ని ఎలాగైనా అడ్డుకోవాలని నాటి వైసీపీ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక కేసు వేసినవారు మిన్నకుండిపోగా, ఈ భూమిలో మచిలీపట్నం డంపింగ్ యార్డులోని చెత్తను తీసుకొచ్చి వేసి మెరక చేశారు. ఇందుకు మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ నిధులు రూ.10 లక్షలకు పైగా ఖర్చు చేసినట్లుగా చూపి బిల్లులు చేసుకున్నారు. అంతటితో ఆగకుండా వైసీపీ నాయకులు జాతీయ రహదారి పక్కనే ఉన్న అత్యంత విలువైన భూమిని తమ అనుచరులకు సెంటు రూ.లక్ష, లక్షన్నరకు విక్రయించారు. అనధికారికంగా రేకుల షెడ్లు వేయించారు. దీంతో ఈ భూమి వైసీపీ నాయకులు, వారి అనుచరుల ఆధీనంలోకి వెళ్లింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూమిలో అక్రమంగా నిర్మించిన రేకులషెడ్లను తొలగించింది.



స్టేడియం నిర్మాణం కోసం గతంలో టీడీపీ ప్రభుత్వం కేటాయించిన భూమి ఇదే.. (ఇన్‌సెట్‌లో) స్టేడియం శంకుస్థాపన సమయంలో వేసిన శిలాఫలకం

రూ.37 కోట్ల అంచనాతో డీపీఆర్

మచిలీపట్నంలో స్టేడియం నిర్మాణం కోసం రూ.37 కోట్ల అంచనాలతో డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్)ను తయారు చేశారు. జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ద్వారా ఈ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపింది. గోసంఘం మిగతా 6లో..

మళ్లీ వరద



లింగాల కాజ్‌వేను తాకుతూ ప్రవహిస్తున్న మునేరు వరద

పులిచింతలకు భారీగా వరద.. మునేరు ఉగ్రరూపం

- 2 లక్షల క్యూసెక్కుల వరకు దిగువకు విడుదల
- ప్రకాశం బ్యారేజీకి చేరుకుంటున్న ప్రవాహం
- మునేరు, పాలేరుకు వరద ప్రమాద హెచ్చరిక
- తెలంగాణాలో కురుస్తున్న వర్షాలకు భారీ ఇన్‌ఫ్లో

కంచికచర్ల/వత్సవాయి/జగ్గయ్యపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కృష్ణానదికి మళ్లీ వరద వస్తోంది. శనివారం రాత్రి 8 గంటల సమయానికి పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజీకి 2 లక్షల క్యూసెక్కులు వదిలారు. పులిచింతల ప్రాజెక్టు వద్ద శనివారం ఉదయం 5 గంటలకు 1,66,709 క్యూసెక్కులున్న అవుట్ ఫ్లో, 8 గంటలకు 1,36,598 క్యూసెక్కులకు తగ్గింది. సాయంత్రం 5 గంటల వరకు వరద నిలకడగానే ఉంది. 6 గంటల నుంచి పెరగడం ప్రారంభించింది. రాత్రి 8 గంటలకు నాగార్జున సాగర్ నుంచి 1,76,722 క్యూసెక్కులు, మూసీ నుంచి 10 వేల క్యూసెక్కులు.. వెరసి పులిచింతలకు 1,86,722 క్యూసెక్కులు ఇన్‌ఫ్లోగా వస్తోంది. ఆరు గేట్లు నాలుగు మీటర్లు ఎత్తి 1,79,526 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 16,600 క్యూసెక్కులు, స్లూయిస్ లీకేజీల ద్వారా 400 క్యూసెక్కులు వెరసి.. 1,96,526 మిగతా 6లో..

మూడు రోజులు భారీ వర్షాలు

వాతావరణ శాఖ వెల్లడి » మళ్లీ వరద హెచ్చరికతో అప్రమత్తం

మచిలీపట్నం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కోస్తా తీరం వెంబడి రానున్న మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ శనివారం హెచ్చరించింది. ఈ నెల 17, 18, 19 తేదీల్లో ఈ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కాగా, శుక్రవారం సాయంత్రానికి ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలోకి 2.98 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శనివారం సాయంత్రానికి 2.44 లక్షల క్యూసెక్కుల నీటిని వదిలారు. పులిగడ్డ ఆక్విడెక్టు వద్ద నాలుగు అడుగుల దిగువన వరద నీరు ప్రవహిస్తోంది. మహారాష్ట్రతో పాటు కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మిగతా 6లో..

రూ.లక్షను ఏడాదిలో రూ.2 లక్షలు చేసి ఇస్తానని నమ్మించి వందలాది మంది నుంచి రూ.కోట్లు వసూలుచేసి బోర్డు తిప్పేసిన యూపిక్స్ సిసీ యానిమేషన్స్ కేసు కొలిక్కి వచ్చింది. ఈ మొత్తం మోసంతో సంబంధం ఉన్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, క్రైమ్స్ డీసీపీ తిరుమలేశ్వర్‌రెడ్డి, ఉత్తర మండలం ఏసీపీ స్రవంతిరాయ్, సత్యనారాయణపురం ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి శనివారం పోలీసు కమిషనర్ కార్యాలయంలో వెల్లడించారు.



వివరాలు వెల్లడిస్తున్న సీపీ రాజశేఖరబాబు

ఆశల యూపిక్స్

యూపిక్స్ కేసును ఛేదించిన పోలీసులు

ముగ్గురు అరెస్టు.. ఒకరికి నోటీసులు

- 344 మంది నుంచి రూ.592.72 కోట్ల వసూలు
- 183 మంది నుంచి రూ.201.55 కోట్లు హాంఫట్
- ఎలాంటి లాభం పొందని బాధితులు 25 మంది
- నిందితుల ఆస్తుల జప్తునకు ప్రణాళిక

విజయవాడ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : సత్యనారాయణపురానికి చెందిన నిడుమోలు వెంకట సత్యలక్ష్మీ కిరణ్ 2014లో యూపిక్స్ క్రియేషన్స్‌ను ఏర్పాటు చేశాడు. 2017లో ఈ కంపెనీలో మ్యాజిక్ టాయ్స్ పేరుతో యానిమేషన్ సిరీస్‌ను రూపొందించింది. ఇందులో నరసరావుపేటకు చెందిన పి.మాల్యాద్రిరెడ్డి రూ.60 లక్షలు పెట్టుబడిగా పెట్టారు. ఈ సిరీస్‌ను ఆయన రూ.1.04 కోట్లకు విక్రయించారు. ఒక్కసారిగా రూ.40 లక్షల లాభాన్ని చూసిన కిరణ్, మాల్యాద్రిరెడ్డి ప్రజలను మోసం చేయడానికి ఇదే మార్గమని భావించారు. వెంటనే మిట్టపల్లి రాజేంద్ర, కొత్తూరి వేణుగోపాల్‌ను కలిసి విషయం మిగతా 6లో..

బాధ్యతగా.. దసరా వేడుకలు



వివిధ విభాగాలకు బాధ్యతల అప్పగింత

- 20న దసరా సమన్వయ కమిటీ సమావేశం
- లోటుపాట్లపై ఆ తర్వాత నిర్ణయాలు
- టెండర్ల ప్రక్రియ పూర్తిచేసేలా అడుగులు

దసరా ఉత్సవాలకు సంబంధించి వివిధ విభాగాలకు కీలక బాధ్యతలు అప్పగించారు. లోటుపాట్లపై ఈనెల 20న జరిగే సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించి ఉత్సవాల విజయవంతానికి మరిన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ముందుగా దేవస్థానం తరఫున ఆయా విభాగాల అధికారులకు బాధ్యతలు అప్పగించడంతో పాటు టెండర్ల ప్రక్రియను చేపట్టేలా ఆదేశాలు జారీ చేశారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి

బాధ్యతలు ఇలా..

- ఇప్పటికే నిర్ణయించిన అలంకారాల మేరకు వైదిక కమిటీ, అర్చకులకు మార్గదర్శకాలు నిర్దేశించారు. దర్శన సమయాలు, నివేదనలు, మహా నివేదనలు, పంచహారతులు, ప్రత్యేక కుంకుమార్చన, చండీహోమాలు, సాయంకాల ఊరేగింపు, వేదసభ, చివరిరోజు కృష్ణానదిలో తెప్పోత్సవ కార్యక్రమాల బాధ్యత వీరిదే.
- ఇంజనీరింగ్ విభాగంలోని ఈఈ-1కు కొండపైన టోల్‌గేట్ నుంచి శివాలయం రాయబార మండపం వరకు బాధ్యతలు అప్పగించారు. క్యూలైన్ల ఏర్పాటు, వాటర్ ప్రూఫ్ షామియానాలు, విద్యుద్దీపాలంకరణ, జనరేటర్లు, మైక్‌సెట్లు, అనౌన్స్‌మెంట్, క్యూలైన్లలో కార్పెట్లు, తాగునీరు, సీసీ కెమెరాలు, టీవీలు, డిపార్ట్‌మెంట్ ప్రొటోకాల్ స్టాళ్లు, టేబుళ్లు, కుర్చీలు, మీడియా పోడియం, మీడియా సెంటర్, మీడియా మెస్, అగ్నిమాపక వాహనాలు, పరికరాల ఏర్పాటు, సెక్యూరిటీ మెటల్ ఫ్రేమ్స్, ఫుట్‌పాల్ కెమెరాలు, దర్శన టికెట్ కౌంటర్లు, సైన్‌బోర్డులు, ఫ్లెక్సీలు అప్పగించారు. ఈఈ-2కు కొండ దిగువన వినాయకుడి గుడి నుంచి టోల్‌గేట్ వరకు క్యూలైన్ల ఏర్పాటు, వాటర్ ప్రూఫ్ షామియానాలు, విద్యుద్దీపాలంకరణ, మైక్ అనౌన్స్‌మెంట్, తాగునీరు, సీసీ కెమెరాలు, కనకదుర్గానగర్‌లో ప్రసాదాల కౌంటర్లు, స్టాఫ్ మెస్, సీతమ్మవారి పాదాలు/పున్నమిఘాట్/భవానీ ఘాట్లలో జల్లు స్నానాలు, టాయ్‌లెట్లు, దుస్తులు మార్చుకునే గదులు, హోల్డింగ్, కంపార్ట్‌మెంట్ మిగతా 6లో..

మరెన్నో విభాగాలకు బాధ్యతలు

ఉత్సవాలకు సంబంధించి సెక్యూరిటీ, కనకదుర్గ ప్రభ, కేశఖండనశాల, అకామిడేషన్, పరిపాలన, నగదు, లీజులు, ఫెస్టివల్, స్టేషనరీ, ఐటీ, ప్రొవిజన్స్ స్టోర్, ప్రధాన దేవాలయం, ప్రొటోకాల్ విభాగం చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి కూడా బాధ్యతలు అప్పగించారు.

ఎన్నికలపై విశ్వసనీయత కల్పించాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

విజయవాడ సిటీ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికలపై విశ్వసనీయత పెంచే బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని పలువురు రాజకీయ ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. బిహార్ ఎన్నికల్లో జరిగిన ఓట్ల చోరీ ఉదంతంపై పౌర స్పందన వేదిక ఆధ్వర్యాన విజయవాడలోని బాలోత్సవ భవనంలో శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తులసీరెడ్డి, కొలనుకొండ శివాజీ, బొర్రా కిరణ్, వామపక్ష పార్టీల నాయకులు అక్కినేని వనజ, రమాదేవి, భార్గవశ్రీ, జమలయ్య తదితరులు పాల్గొని వారి అభిప్రాయాలను వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా వారికి అనుకూలమైన వ్యక్తులను ఎన్నికల సంఘానికి నియమించుకుని ప్రణాళికాబద్ధంగా ఓట్లు చోరీ చేస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్ల చోరీపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తుంటే, తనకేమీ సంబంధం లేదన్నట్లు ఎన్నికల కమిషన్ వ్యవహరించడం సబబు కాదన్నారు. దొంగ ఓట్లతో మళ్లీ గద్దెనెక్కాలని మాజీ సీఎం జగన్ విఫల యత్నం చేశారన్నారు. బీజేపీ ఓట్ల చోరీపై జగన్ ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఓట్ల చోరీని ఉద్దేశించి సీఎం చంద్రబాబు, సీనియర్ రాజకీయ నాయకులు బాధ్యతతో చేసిన వ్యాఖ్యలను పలువురు హర్షించారు.

ఉమ్మడి జిల్లాలో 8,240 హెక్టార్లలో పంట నష్టం

• దెబ్బతిన్న వరి, పత్తి, మినుము, పెసర పంటలు • ప్రాథమికంగా అంచనా వేసిన వ్యవసాయశాఖ

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): అధిక వర్షాలు, కృష్ణానదికి వచ్చిన వరదల వల్ల ఉమ్మడి జిల్లాలో 8,240 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ఎన్టీఆర్ జిల్లావ్యాప్తంగా 11 మండలాల్లోని 160 గ్రామాల్లో 4,252 మంది రైతులకు చెందిన 3,053 హెక్టార్లలో వరి, 971 హెక్టార్లలో పత్తి, 198 హెక్టార్లలో మినుము, 397 హెక్టార్లలో పెసర పంట దెబ్బతిన్నాయి. కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఏడు మండలాల్లోని 46 గ్రామాలకు చెందిన 3,702 మంది రైతుల పొలాల్లో 3,620 హెక్టార్లలో వరి, ఒక హెక్టార్‌లో మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అంచనా వేశారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 505

దుర్గగుడిలో కృష్ణాష్టమి

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. కృష్ణుడి విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. గోమాతకు విశేష పూజలు జరిపారు. వివిధ రకాల ప్రసాదాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. ఈవో శీనానాయక్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని, దుర్గమ్మను దర్శించుకున్నారు. దేవస్థాన పురాణ పండిట్ శ్రీకృష్ణావతార విశేషాలపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు.



బాధ్యతగా.. దసరా వేడుకలు

(5వ పేజీ తరువాయి)

ఏరియాల్లో షామియానాలు, వీఎంసీ దగ్గర దర్శన టికెట్ కౌంటర్లు, పున్నమిఘాట్ దగ్గర వీఐపీల వెహికల్స్ పాయింట్ నిర్వహణ, గాంధీ మున్సిపల్ కాలేజీలో ఉభయదాతలను బస్సు ద్వారా కొండపైకి చేర్చటం, కలెక్టర్ ఆఫీసు, స్టేట్ గెస్ట్‌హౌస్‌లో దర్శనం టికెట్ కౌంటర్లు, అగ్నిమాపక వాహనాలు, పరికరాలు, మెటల్ ఫ్రేమ్స్, ఫుట్‌ఫాల్ కెమెరాలు, ఫ్లెక్సీలు, సైన్‌బోర్డులు వంటి బాధ్యతలు అప్పగించారు.

● ఈ ఏడాది బుద్ధావారి పాయింట్, శృంగేరి షెడ్, నూతన ప్రసాదం పోటు భవనాల్లో ప్రసాదాల తయారీ కేంద్రాలను నిర్దేశించారు. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్‌తో ప్రతి రోజూ మూడు షిఫ్టుల విధానంలో లడ్డూలు తయారు చేయించాలి. ఎప్పటికప్పుడు కౌంటర్లకు తరలించే బాధ్యత ప్రసాదాల తయారీ విభాగానిది.

ఆశల యూపీక్స్

(5వ పేజీ తరువాయి)

వివరించారు. రూ.లక్ష పెట్టుబడికి ఏడాది తర్వాత రూ.2 లక్షలు ఇస్తామంటూ ప్రచారం చేశారు.

డిపాజిట్లుగా రూ.కోట్లు

2018-2024 డిసెంబరు వరకు 344 మంది నుంచి రూ.593 కోట్లను డిపాజిట్లుగా సేకరించారు. ఈ మొత్తం డిపాజిటర్లకు 1,953 బాండ్లు జారీ చేశారు. రూ.392 కోట్లను ఖాతాదారులకు తిరిగి చెల్లించారు. 183 మంది ఖాతాదారులకు రూ.201 కోట్లను చెల్లించకపోవడంతో వారంతా నష్టపోయారు. ఈ మొత్తం నగదు నుంచి నిడుమోలు వెంకట సత్యలక్ష్మీ కిరణ్ రూ.26.24 కోట్లను, నరసరావుపేటకు చెందిన మిట్లపల్లి రాజేంద్రబాబు, మరో వ్యక్తి కలిసి రూ.71.18 కోట్లను, కొత్తూరి వేణుగోపాలరావు రూ.27.26 కోట్లను, పేరం మాల్యాద్రి అండ్ కో రూ.10 కోట్లను దుర్వినియోగం చేసినట్టు గుర్తించారు.

మళ్లీ వరద

(5వ పేజీ తరువాయి)

క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.

ఉధృతంగా మునేరు

మునేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. శనివారం సాయంత్రం 4 నుంచి 5 గంటల సమయంలో 10.2 అడుగుల నీటిమట్టానికి వరద చేరుకుంది. దీంతో లింగాల కాజ్‌వేకు వరద తాకింది. మరో అడుగు పెరిగితే కాజ్‌వే మీదుగా వరద ప్రవహించే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఏపీ, తెలంగాణ మధ్య రాకపోకలు నిలిచిపోతాయి. మన దగ్గర వర్షాలు తగ్గినా.. తెలంగాణాలో వర్ష ప్రభావం కారణంగా మునేరుకు వరద చేరుతోంది. పోలంపల్లి ఆనకట్ట దగ్గర అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఇన్‌ఫ్లో 19,686, అవుట్‌ఫ్లో 19,478 క్యూసెక్కులుగా ఉంది. వరద ఇంకా పెరిగే అవకాశం ఉందని, నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కాజ్‌వే వద్ద రెవెన్యూ, పోలీసుల నిఘా ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటల సమయంలో 31 వేల క్యూసెక్కులకు వరద చేరింది.

సమస్యల స్టేడియం

(5వ పేజీ తరువాయి)

వద్ద ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.17 కోట్లు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి రూ.9 కోట్లు, 50 మీటర్ల పొడవుతో స్విమ్మింగ్‌పూల్ నిర్మాణానికి రూ.9 కోట్లు, ఇతరత్రా పనుల నిమిత్తం మొత్తంగా రూ.37 కోట్ల అంచనాలు రూపొందించారు. గో సంఘం వద్ద స్టేడియం కోసం కేటాయించిన భూమి ఏడేళ్లుగా ఖాళీగానే ఉండటంతో తుమ్మచెట్లు మొలిచాయి. మంత్రి కొల్లు రవీంద్ర చొరవ తీసుకుని ఇక్కడ స్టేడియం నిర్మిస్తామని చెబుతున్నారు.

● తాజాగా స్టేడియం నిర్మాణ ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి పంపడంతో మచిలీపట్నం వాసుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. పాఠశాల స్థాయిలో ఏటా జరిగే క్రీడా పోటీలను గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించాల్సి వస్తోంది.

మూడు రోజులు భారీ వర్షాలు

(5వ పేజీ తరువాయి)

ఈనెల 23, 24 తేదీల నాటికి ప్రకాశం బ్యారేజీకి 6 లక్షల క్యూసెక్కుల వరకు వరద నీరు చేరే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. శనివారం జిల్లాలో వర్షం కురవకపోవడంతో ఇప్పటికే నీటిలో మునిగిన వరిపైరు కొంతమేర బయటపడింది. ఇప్పటివరకు నీటిలో ఉన్న వరిపైరు నిలదొక్కుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.


గన్నవరం ఏఎంసీ ప్రమాణస్వీకారం నేడు

గన్నవరం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : గన్నవరం మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణస్వీకారం ఆదివారం చేయనున్నారు. ప్రభుత్వం ఇటీవల ఏఎంసీ పాలకవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏఎంసీ చైర్మన్‌గా గూడవల్లి నరసింహారావు, వైస్ చైర్మన్‌గా కొండేటి వెంకటేశ్వరరావు, డైరెక్టర్లుగా ఆర్నే పల్లి రామలక్ష్మి, గండికోట వర లక్ష్మి కొలసాని శివలీల, కల పాల స్వాతి, వనజారాణి ప్రమాణస్వీ కారం చేయనున్నారు.













పదవీ ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి,
తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగపు అధికార ప్రతినిధి,
ప్రసాదంపాడు గ్రామ ఉపసర్పంచ్
గౌ॥ శ్రీ గూడవల్లి నరసింహారావు (నర్సయ్య) గారు
నేడు గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా
పదవీ ప్రమాణ స్వీకారం చేయుచున్న శుభ సందర్భంగా వారికివే
మా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ..
భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు
అధిరోహించాలని కోరుకుంటూ...



గౌ॥ శ్రీ యార్లగడ్డ వెంకట్రావు గారు
గన్నవరం శాసనసభ్యులు

	పోలిశెట్టి రమణ టిడిపి అధ్యక్షులు, ప్రసాదంపాడు	కొండేటి వెంకటరత్నం టిడిపి ప్రెసిడెంట్, పాతపాడు	మండల రాజేష్ బాబు టిడిపి ప్రెసిడెంట్, అంబాపురం
	బెజవాడ రామకృష్ణ టిడిపి ప్రెసిడెంట్, పి. నైనవరం	చాగంటిపాటి వెంకటకృష్ణ టిడిపి ప్రెసిడెంట్, ఎనికేపాడు	బండి వెంకటరావు టిడిపి ప్రెసిడెంట్, నిడమానూరు
	జొన్నలగడ్డ శ్రీనివాసరావు టిడిపి ప్రెసిడెంట్, గూడవల్లి	నబిగాని కొండయ్య టిడిపి ప్రెసిడెంట్, రామవరప్పాడు	కలకోటి శ్రీనివాసరెడ్డి టిడిపి ప్రెసిడెంట్, నున్న
	నెక్కంటి శ్రీదేవి మహిళా అధ్యక్షురాలు	గుజ్జర్లపూడి అజిత ఎం.పి.టి.సి.	నూతి సుభాషిణి గ్రామ అధ్యక్షురాలు
	దాసరి శ్వేత	లావణ్య నెలకుదిటి	సాయి ప్రత్యూష కొత్త
	కొంగర శ్రీవిధ్య	కొంగర ప్రవీణ	కొంగర ఉమా మహేశ్వరి
	గద్దె శివకుమారి	ఆచంట రాణి	కుదరవల్లి పద్మ
	పాలపర్తి వెంకటలక్ష్మీ (వెంకమ్మక్క)	శ్రావణి తాటిమళ్ళ	శాంతిశ్రీ
	కొల్లి సునీత	అన్నపూర్ణమ్మ	దాసరి రాణి
	దాసరి కళావతి	బండ్ల సుధారాణి	కొలకలూరి వెంకటేశ్వరమ్మ
	సంధ్య ముదిలి	పైడి సంధ్య	విజ్జి లక్ష్మీ
	లింగ వర ప్రియ	మండలి పద్మావతి	అల్లిన గౌరి
	విజ్జి రేణుక	రావూరి మంగ	విజయలక్ష్మీ
	బుగ్గవరపు గౌరి	వడ్డపల్లి నాగమణి	కాజా శ్రీలక్ష్మీ
	లంకలపల్లి లక్ష్మీ శ్యామల	అబ్దుల్ అమీరున్నాసా	ఎల్. రవికాంత్
	పెందుర్తి వంశీ	కొంగర గోపి	కొంగర జగన్
	కోనేరు సుబ్బారావు	ఈలప్రోలు రాము	గోగినేని రాజేష్
సుబ్బ తోట	భరతవర్మ కళ్ళేపల్లి	కొలకలూరి వినోద్	తుమ్మల హరికృష్ణ (టింకు)
విక్కీ కొలకలూరి	యాండ్రపు సాయి	సత్యం తాళ్ళూరి	గొర్ల రాజేష్
దోనేపూడి లోహిత్	బొండాడ మోహన్	చలసాని సుధీర్	కాజా కిషోర్
నూతి రామకృష్ణ	వేమూరి రామకృష్ణ	లింగా వెంకటేష్	తిరుపతి ప్రభు
భాషా షరీఫ్ & బ్రదర్స్	ఖాదర్ భాష (సీలింగ్)	కోనేరు రాఘవరావు	అట్లూరి లక్ష్మీ వర ప్రసాదు (చిట్టిబాబు)
దాసరి వీరబాబు	చలసాని ఫణీంద్ర	ఎల్.ఐ.సి. సాంబశివరావు	గుత్తికొండ ఉమామహేశ్వరరావు
తలశిల రామకృష్ణ	బొప్పన చిన్ను	మొక్కపాటి చైతన్య	మాలెంపాటి పూర్ణ
శనాపతి దుర్గారావు	లంకలపల్లి యోగేశ్వరరావు	పట్టెపు దుర్గారావు	జున్నూరు వాసు & ఫ్రెండ్స్
లంకలపల్లి పూషన్ కుమార్ & ఫ్రెండ్స్	ఇజ్జి రాము	కళ్ళేపల్లి రామకృష్ణరాజు	యరబాల రాంబాబు
పాలపర్తి అప్పలరాజు	కోటా రాంబాబు	తోట వెంకటరావు	చిప్పల బాలు
పసుపులేటి రమణ	పెద్ద అన్నాజి	శివయ్య	జిలా బాబూరావు
కడవకొల్లు సుబ్బారావు (కరెంట్)	గంగాధర నాయుడు	మందే అప్పారావు	మందే శేషగిరి
రమణ, ఎలక్ట్రీషియన్	ఎలకల మహేష్	అంకం మోక్ష	కొల్లి పూర్ణచంద్రరావు
గద్దె రామకృష్ణ	తుమ్మల భోగేశ్వరరావు	జి.వి. సురేంద్ర	కంచర్ల పవన్
చిగురుపాటి మహేష్	దాసరి నామేశ్వరరావు	నవిగాని కొండయ్య	అద్దెపల్లి సాంబశివనాగరాజు
కళ్ళేపల్లి సాయి రామరాజు	కొంగన రవికుమార్	మున్నంగి సత్యనారాయణ	కొల్లి శ్యామలరావు
సూర్యదేవర శ్రీనివాసరావు	ఎక్కటి రమేష్	చలపతిరావు డి.టి.డి.సి.	చాపరాల సత్యానంద్
దాసరి శివరామకృష్ణ (చంటి)	కాజా కుమారి	కుదరవల్లి రాణి	ఆచంట భవానీ

శ్రీ గూడవల్లి నరసింహారావు (నర్సయ్య) గారు
ఛైర్మన్ : గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ

క్రీడలతోనే జాతీయ స్థాయి గుర్తింపు

గన్నవరం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : క్రీడలతోనే జాతీయస్థాయి గుర్తింపు లభిస్తుందని సర్పంచ్ నిడమర్తి సౌజన్య అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో రాష్ట్ర వ్యాయామ విద్యా ఉపాధ్యాయ సంఘం వైస్ ఛైర్మన్ కె.వి.ఆర్ కిషోర్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు జరుగుతున్న నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. వైస్ ఛైర్మన్ కె.వి.ఆర్ కిషోర్ మాట్లాడుతూ, నాలుగు రోజులపాటు వాలీబాల్ పోటీలు జరుగుతాయని, గెలుపొందిన జట్లకు నగదు రివార్డులతో పాటు షీల్డ్ అందిస్తామన్నారు. ఈ పోటీలకు నియోజకవర్గంలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల నుంచి 25 టీములు పాల్గొం టారని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత, పీఆర్‌కే ఫౌండేషన్ ఛైర్మన్ పారా రామకృష్ణ, నిడమర్తి నాగేశ్వరరావు, కంభంపాటి సూర్యచంద్రరావు, ముక్కామల సుబ్బారావు, బాబూరావు, సగ్గుర్తి శ్రీనివాసరావు, కెఎస్ జగదీశ్వరరావు, టీఎస్ఆర్‌కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షణ చేపట్టాలి

ఉయ్యూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతకు ప్రతిఒక్కరు మొక్కలునాటి సంరక్షించడం ఉద్యమంలా చేపట్టాలని పెదఓగిరాల పీఏసీఎస్ అధ్యక్షుడు మున్నంగి శ్రీనివాసరెడ్డి అన్నారు. కేడీసీసీ బ్యాంకు అందజేసిన వివిధ రకాల 4వేల మొక్కలను గ్రామస్తులకు అందజేశారు. ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్‌కుమార్, సొసైటీ డైరెక్టర్ సాంబశివరావు, పార్టీ నాయకులు ప్రసాదరెడ్డి, వడ్డే సాయిశోభన్, పోతిరెడ్డి, సుభాని, కళ్యాణ్, వేణుగోపాలరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.










సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్.. పార్టీ రూరల్ కార్యాలయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

ఆదర్శప్రాయుడు గౌతు లచ్చన్న

లచ్చన్న 116వ జయంతిలో ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు

పెనమలూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : రాజకీయాలకు ఉన్నత విలువలు చేర్చి కొత్తపుంతలు తొక్కించిన ఆదర్శప్రాయుడు సర్దార్ గౌతు లచ్చన్న అని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం లచ్చన్న 116వ జయంతి సందర్భంగా పోరంకి టీడీపీ కార్యాలయంలో లచ్చన్న చిత్రపటానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, పీతా గోపీచంద్, సంగెపు రంగారావు, తాతపూడి గణేష్, సురేష్, మాదు రామకృష్ణ, బడుగు సాంబశివరావు, అబ్దుల్ సలాం, ఇర్ఫాన్ పాషా, తుమ్మల రాంకుమార్, దోనేపూడి రవికిరణ్, బొంగరాల అబ్రహం, వెలిసెల రఘు పాల్గొన్నారు.

యనమలకుదురులో..

లచ్చన్న పోరాటయోధుడే కాదు గొప్ప సంఘ సంస్కర్త అని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్ అన్నారు. యనమలకుదురు కొండ వెనుక గల సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం వద్ద శనివారం జయంతి కార్యక్రమం శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరంకి కుటుంబరావు, బెజవాడ శివయ్య, మొక్కపాటి శ్రీనివాస్, వీరంకి నంది, బెజవాడ వెంకటేష్, పామర్తి మణి, నార్గం రాము, ఈడే శ్రీనివాస్, జన్ను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు : గౌతు లచ్చన్న నేటితరానికి ఆదర్శప్రాయుడుగా నిలిచారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ కీర్తించారు. లచ్చన్న సేవాసమితి అధ్యక్షుడు కాగిత కొండ ఆధ్వర్యంలో లూకాస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన లచ్చన్న జయంతి కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్కూల్‌లో 35 మంది అనాథ విద్యార్థులకు కాగిత కొండ సమకూర్చిన నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఉయ్యూరు ఛైర్మన్ వి.సత్యనారాయణ, మాజీ ఛైర్మన్ జె.పూర్ణచంద్రరావు, కౌన్సిలర్ పద్మావతి, ఆరేపల్లి సుబ్బారావు, పడమట వెంకటేశ్వరరావు, రత్తయ్య, వెంకటేశ్వరరావు, స్కూల్ నిర్వాహకుడు జెట్టి జోషికుమార్ పాల్గొన్నారు.

ప్రసాదంపాడు : బడుగుల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న అని, ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం విజయవాడ రూరల్ మండల టీడీపీ కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న 116 జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొడ్డళ్ల చిన్నరామారావు, గూడపాటి తులసిమోహన్, గూడవల్లి నరసింహారావు, వైస్ కొండేటి వెంకటేశ్వరరావు, బెజవాడ రామకృష్ణ, బండి వెంకట్రావు, నెక్కంటి శ్రీదేవి, అద్దేపల్లి సాంబశివరావు, నబిగాని కొండ, అడుసుమిల్లి నవీన్, కానూరు యుగంధర్ తదితరులు పాల్గొనారు.




నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న వైవీబీ రాజేంద్రప్రసాద్

హనుమాన్‌జంక్షన్ : అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ఆదర్శనీయమని బాపులపాడు ఎంపీపీ వై.నగేష్ అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని శనివారం మండల కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ జయరాజు, పుసులూరు లక్ష్మీనారాయణ, కోటయ్య, సూర్యపకాష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

గన్నవరం : సర్దార్ గౌతు లచ్చన్న భావితరాలకు స్ఫూర్తి అని ఎంపీటీసీ సభ్యుడు, గౌడ సంఘ నేత పడమట రంగారావు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో లచ్చన్న జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల కార్యదర్శి బోడపాటి రవికుమార్, పలగాని రాజాబాబు, మోర్ల నాగబాబు, రమేష్, మోదుగుమూడి వేణు, పలగాని రాంబాబు, కొండేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు: సాహసానికి సర్దార్ గౌతు లచ్చన్న ప్రతీక అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ అన్నారు. కంకిపాడులోని టీడీపీ కార్యాలయంలో శనివారం లచ్చన్న జయంత్రి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వీరంకి పావనమూర్తి, క్లస్టర్ కో కన్వీనర్ పులి శ్రీనివాసరావు, కొండా నాగేశ్వర రావు, చిట్టూరి నాగేశ్వరరావు, గోగినేని వెంకటరమణ, కొండవీటి శివయ్య, వీరంకి శ్యామ్, ఈడా గంగరాజు, ఈడా కోటేశ్వరరావు, నాగరాజు, వణుకూరు విక్రం, యలమంచిలి భార్గవ్ రామ్ పాల్గొన్నారు.





ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పెనమలూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. పెనమలూరు వంతెన డౌన్ వేణుగోపాలస్వామి ఆలయంలో మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌లు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు కార్యక్రమంలో అను మోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్ ప్రసాద్, కమిటీ సభ్యులు గోగం వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, పండు, నాగయ్య, వీరబోయిన రాము, సతీష్ పాల్గొన్నారు.



పెనమలూరు గోపాలకృష్ణ ఆలయంలో మంత్రి సారథి, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పూజలు



కానూరు వేణుగోపాలస్వామి ఆలయంలో..

కానూరు : కానూరులో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో స్థానిక యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కంకిపాడు : కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారులను కృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించిన తీరు అలరించిందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని మంతెనలో కృష్ణాష్టమి సందర్భంగా ఏర్పాటు చేసిన కృష్ణాష్టమి వేడుకల్లో శనివారం ఆయన పాల్గొన్నారు. ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, సతీష్, బ్రహ్మాజి తదితరులు పాల్గొన్నారు. కోలవెన్నులో కృష్ణాష్టమి వేడుకలు స్థానిక టీడీపీ నాయకులు కొలుసు రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



మంతెనలో కృష్ణాష్టమి వేడుకలు

నిలకడగా వన్నేరువాగు వరద ఉధృతి



ఉంగుటూరు, ఆగస్టు 16 (ఆంధ్ర జ్యోతి) : మండలంలో వన్నేరువాగు కు వరద ఉధృతి నిలకడగా కొనసాగుతోంది. కాలువ పరీవాహక ప్రాంతాలైన ఇందుపల్లి, జంధ్యాలవారికండ్రిక, వెంకట్రామాపురం, లంకపల్లి, ముక్కపాడు తదితరగ్రామాల్లో వరిపొలాలు ఇంకా నీటిముంపులోనే వుండిపోయాయి. నీటిముంపునుంచి ఇంకా తేరుకోని వరిపొలాలను శనివారం డీసీ ఛైర్మన్ తుమ్మల జగదీష్ స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. వన్నేరువాగుపై పలుచోట్ల గట్లు బలహీనంగా వుండటం గమనించిన ఆయన వెంటనే జేసీబీని తెప్పించి రైతుల సాయంతో యుద్ధప్రాతిపదికన గట్లను మెరకచేయించి పటిష్టపరిచే చర్యలు చేపట్టారు. ఇందుపల్లి రైతులు మసిముక్కు పిచ్చేశ్వరరావు, గంగిరెడ్డి రమేష్, మసిముక్కు వెంకటేశ్వరరావు, చెరుకుమల్లి శోభనాద్రీశ్వరరావు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఉయ్యూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సం ఘాల మహిళలకు ప్రభు త్వం అందిస్తున్న సహా యంతో స్వయం ఉపాధి కల్పించుకుని ఆర్థిక స్వా లంబన సాధించాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. చినఓగిరాల తేజశ్రీ సంఘానికి చెం దిన కొనకళ్ల మధులతకు వెలుగు ఎస్ఈ ఆర్‌పి ద్వారా మంజూరైన ఎగ్ కార్ట్‌ను ఎమ్మెల్యే అందజే శారు. టీడీపీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, సర్పంచ్ శిరీష, పీఏసీఎస్ అధ్యక్షుడు పాలడుగు రామకృష్ణ, పార్టీ నాయకులు వత్సవాయి ఏడుకొండలు, కంచర్ల కోటేశ్వరరావు, ఏపీఎం అమరేశ్వరరావు, సీసీ నాగేశ్వరి, వీఓఏ మౌనిక, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

PLOT FOR SALE

» మైలవరం నుండి అవుట్ రింగురోడ్డు, గ్రీన్ ఫీల్డ్ హైవే దగ్గరలో తారురోడ్డు ఫేసింగ్ ఇళ్ళను అనుకొని వున్న ఓపెన్ ప్లాట్స్ 100 గజాలు 5,50,000/0 మాత్రమే ✆ 73302 74785 AJB-205

» 150 చ.గ. నుండి 1200 చ.గ. ప్లాట్స్ అమ్మకం. చ.గ.5,000/- నుండి 1,30,000/- గూడవల్లి, గన్నవరం దగ్గర, పోరంకి, కంకిపాడు విజయవాడ సిటీ & అమరావతి సిటీ M.P.Developers: ✆ 94944 03040 AJB-76

FLAT FOR SALE

» 1 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. మంటాడ విలేజ్, ఉయ్యూరు దగ్గరలో రేట్ 24 లక్షలు బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర. 95531 31548 AJB - 223

» 21 లక్షలకే గొల్లపూడిలో 600 Sft. 1st ఫ్లోర్ 2B/R తూర్పు ఫేస్ గ్రూప్ హౌస్, 24 లక్షలకే కేదారేశ్వరపేట 2 B/R గ్రూప్ హౌస్ అమ్మకం. సంప్ర. 93810 60509 AJB - 209475

» Ravuri Vista, CTO Colony New 3 BHK Apartment (1800 Sq.ft) 2 Flats is available for sale. Contact : 88850 99038 AJB - 618

» M Square Enclave, Old Malaria Street, Maruthi Nagar New 4 BHK Apartment (2675 Sq.ft) 2 Flats is Available for Sale. Cont : 98482 99038 AJB - 617

» 2 & 3 BHK డీలక్స్ ఫ్లాట్స్. పోరంకిలో 2 BHK @ 36L & 3 BHK @ 55 L గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. CRDA అప్రూవ్డ్ ఓపెన్ ఫ్లాట్స్ M.P.DEVELOPERS. ✆ 89856 50007 AJB-61

» బందర్ రోడ్డు VR సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురు పద్మజ నగర్ కాలనీలో న్యూ 3BHK ఫ్లాట్ (1800 sft) గృహ ప్రవేశానికి సిద్ధంగా కలవు ఫ్లోర్‌కు ఒక ఫ్లాట్ మాత్రమే ✆ 94400 31268 AJB-235605

» విజయవాడలోని సత్యనారాయణపురం, రామలింగేశ్వర పేట్, ముత్యాలంపాడు, ఫుడ్ జంక్షన్, మధురానగర్ & మొఘల్ రాజాపురం, బల్లెం వారి వీధిలో 2/3/4 BHK ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 94949 54857 AJB-863

» 14 లక్షలకే మురళీనగర్‌లో 3వ ఫ్లోర్‌లో సింగిల్ బెడ్‌రూమ్ పెంట్‌హౌస్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సంప్ర: ✆ 93810 60509 AJB-209469

LAND FOR SALE

» విజయవాడ, కానూరు ఆటోనగర్‌లో 251.16 (15x14) చ.గల తూర్పు-ఉత్తరం రెండు రోడ్లు గల కార్నర్ ప్లాట్ అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. సంప్ర. 63015 74339 AJB - 235701

FOOD SERVICE

» ఫిష్, ప్రాన్స్ (చేపలు, రొయ్యలు) ఫంక్షన్లకు, పార్టీలకు హోల్‌సేల్ రేట్లకే డోర్ డెలివరీ ఇవ్వబడును. సంప్రదించండి. వియత్నాం భాషా, సెల్ : 9392118496 AJB - 235747

TO-LET

» విజయవాడ, గాయత్రి నగర్, ఆచార్య రంగా వీధిలో 2 BHK ఫస్ట్ ఫ్లోర్, ఇండిపెండెంట్ హౌస్ అద్దెకు. సెల్ : 9246471857, 9848926691 AJB-235748

» Bharathiramam Commercial Building for Rent (Each 3200 Sq.FT) Prime Location. Rama Chandra Rao Road, Side of Charithasri Hospital. Cont : 98482 99038 AJB - 619

» VJA, Ring Road, Srinivasa Nagar Bank Colony, Omkar Function Hall Road, H.No.297, 3 Rooms Compartment Type, 2nd Floor Rent. ✆ 89784 58577 AJB-998

WANTED

» ప్రముఖ హ్యాండ్ రైటింగ్ శిక్షణ సంస్థనందు వర్క్ చేయుటకు మహిళా టీచింగ్ ఫ్యాకల్టీ కావలెను. అర్హత : ఏదైనా డిగ్రీ. సంప్రదించండి. ✆ 81436 96679 AJB - 1011

» Wanted 2D & 3D Mechanical Cad Designer, Techinical Site Supervisor, (mechanical) Store Keeper, Lathe Machine Operators. Ph.No: 9642117519 AJG-250

WATER PROOFING

» శ్రీ లక్ష్మీ వాటర్ ప్రూఫింగ్ వర్క్స్ : L & T టెక్నీషియన్స్‌చే శ్లాబ్స్, సెల్లార్స్, వాటర్ ట్యాంక్స్, బాత్‌రూమ్ లీక్స్, వాల్స్ చెమ్మలు నివారించబడును. సెల్ : 9000 100 578 AJB-235725

ఫర్నిచర్స్ అమ్మకం

» సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 7,500/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే న్యూ హోటల్ ఐలాపురం స్టార్ ఎదురు, తాజ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136 AJB-235383

SPOKEN HINDI

» Learn Online / Offline Spoken Hindi / English, French & German within 30 Days. 100% Guarantee for all Ages. Free Demo. Cont: 98495 42456 AJB-288

EDUCATION

» Admissions from 18th Aug into ANU Regular BA, BCom and BSc AI & CSc, Scholarships available for qualified. PLNM Degree College, Opp ANU, Cont: 9177408565, 9642656449 AJG-248618

» Distance Admissions: BA, BCom, BSc:CBZ, MPC, MStC, MPCs, PG Arts & Commerce Contact : 7997570408 AJG-248619

వివాహ పరిచయ వేదిక

■ SVS కాపు అండ్ ఆల్ కాస్ట్ పరిచయ వేదిక, 1వ, 2వ వివాహం మరియు తోడు, నీడ వధూవరులకి తేది.07-09-2025విజయవాడలో ఉ॥9గం నుండి సా॥6.30 వరకు. సెల్ : 9398296993 AJO-211491

వడ్డెర వివాహ పరిచయ వేదిక

■ వడ్డెర, వడ్డీలు కులములో మొదటి వివాహం, రెండవ వివాహం వధూవరులకు పరిచయ వేదిక, సెప్టెంబర్ 21వ తేది ఆదివారం విజయవాడలో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 2.30 వరకు, సంప్ర॥ 8712889055 AJO-211496

FOR SALE

★ రెస్టారెంట్ అమ్మకం విజయవాడ భవానిపురం, స్వాతి రోడ్డు రన్నింగ్ కండిషన్లో గ్రౌండ్ వెజ్, 1ST నాన్ వెజ్ & 2nd & 3rd ఫ్లోర్‌లో బ్యాంకెట్ హాల్స్‌తో Phone: 9848446926. AJH- 35064





ఏసీఏ ప్రతిష్ఠ మరింత పెంచుతాం

● నూతన అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్



ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ నుంచి ఏసీఏ అధ్యక్షుడిగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న కేశినేని శివనాథ్

విజయవాడ(స్పోర్ట్స్), ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): ఏసీఏ ప్రతిష్ఠ మరింత పెంచేందుకు కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ క్లబ్‌లో శనివారం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని రాబోయే మూడేళ్ల కాలంలో ఏసీఏ ద్వారా క్రికెట్ అభివృద్ధి, స్టేడియాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేసి నిలుపుకుంటామన్నారు. రాష్ట్రంలోని క్రీడాకారులు అంతర్జాతీయ మ్యాచ్‌లు, ఐపీఎల్‌లో ఆడే విధంగా తయారు చేస్తామని తెలిపారు. ఇందుకు అవసరమైన సిబ్బంది, కోచ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖ స్టేడియంలో ఏపీఎల్ సీజన్-4 విజయవంతంగా జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఏసీఏ కార్యదర్శిగా ఎంపీ సానా సతీష్‌తో పాటు 34 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఏసీఏ అధ్యక్షుడిగా కేశినేని శివనాథ్‌కు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

క్లినిక్ నిర్వహణపై ఈవో అసంతృప్తి



రికార్డులను పరిశీలిస్తున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న క్లినిక్ నిర్వహణ తీరుపై ఈవో శీనానాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఆయన క్లినిక్‌ను పరిశీలించారు. క్లినిక్‌లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడం, రోగుల వివరాల నమోదులో లోపాలు, అవసరమైన మందులు లేకపోవడం వంటి అంశాలను గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్హ త గల నర్సింగ్ సిబ్బందిని కేటాయించినా క్లినిక్‌లో పరిస్థితులు మెరుగుపడలేదని అసహనం వ్యక్తం చేశారు. ఇంకోవైపు చాలీచాలని ప్రదేశంలో, వెంటిలేషన్ తదితరాల లోపాలపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే క్లినిక్‌ను విశాలమైన గదిలోకి మార్చాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈవో వెంట సహాయ కమిషనర్ రంగారావు, ఈఈ బి.రాంబాబు ఉన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం

● విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కోన శశిధర్
● ఘనంగా శారదా విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కోన శశిధర్, చిత్రంలో కళాశాల చైర్మన్ రమేష్‌బాబు, మేనేజింగ్ డైరెక్టర్ శారదాదేవి

విజయవాడ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించడం చాలా అవసరమని విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కోన శశిధర్ అన్నారు. నగరంలోని శారదా విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థిదశలో ఆనందాన్నిచ్చే కొన్ని విషయాలను త్యాగంచేసి చదువుపైనే పూర్తి సమయాన్ని కేటాయిస్తే ఉన్నత స్థితికి చేరతారని చెప్పారు. సోషల్ మీడియా, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. డాక్టర్ వెల్లంకి శేషగిరిరావు మాట్లాడుతూ విద్యార్థుల తమకు అందుబాటులో ఉన్న విద్యా వనరులను ఉపయోగించుకుని బంగారు భవిష్యత్తుకు ప్రణాళిక వేసుకోవాలన్నారు. 11 వసంతాల కాలంలో తాము ఎంతోమంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించామని కాలేజీ చైర్మన్ వై.రమేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి, అడ్వైజర్ ఈఎస్ఆర్‌కె ప్రసాద్, జీఎం జీ.వి.రావు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

నేను బతికే ఉన్నా.. రేషన్ కార్డు పునరుద్ధరించండి

● అధికారులను వేడుకున్న భారతి



మచిలీపట్నం టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): "నేను బతికే ఉన్నా.. నా రేషన్ కార్డు పునరుద్ధరించండి" అంటూ పసుమర్రు గ్రామానికి చెందిన భారతి శనివారం అధికారులను వేడుకుంది. రేషన్ కోసం డీలర్ వద్దకు వెళితే నువ్వు జీవించి ఉన్నట్టు రికార్డులలో కనబడటంలేదని అంటున్నారని తెలిపింది. జూలై వరకు రేషన్ తీసుకున్నానని, ఆగస్టు నెల నుంచి రేషన్ ఇవ్వనంటున్నారని వాపోయింది. సచివాలయ సిబ్బంది నా గోడు వినిపించుకోవడం లేదని చెప్పింది. జిల్లా అధికారులైనా నా సమస్య పరిష్కరిస్తారని కలెక్టరేట్‌కు వచ్చానంటూ కన్నీరు పెట్టుకుంది. ఇప్పటికి రెండు సార్లు తిరిగా, సోమవారం రమ్మంటున్నారని తెలిపింది. నా మొబైల్ నెంబరు, ఈకెవైసీ, ఆధార్‌తో రైస్‌కార్డు అనుసంధానమై ఉందని, అధికారులు తనకు న్యాయం చేయాలని వేడుకుంది.

ఉమ్మడి జిల్లాలో 8,240 హెక్టార్లలో పంట నష్టం

● దెబ్బతిన్న వరి, పత్తి, మినుము, పెసర పంటలు
● ప్రాథమికంగా అంచనా వేసిన వ్యవసాయశాఖ

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): అధిక వర్షాలు, కృష్ణానదికి వచ్చిన వరదల వల్ల ఉమ్మడి జిల్లాలో 8,240 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ఎన్టీఆర్ జిల్లావ్యాప్తంగా 11 మండలాల్లోని 160 గ్రామాల్లో 4,252 మంది రైతులకు చెందిన 3,053 హెక్టార్లలో వరి, 971 హెక్టార్లలో పత్తి, 198 హెక్టార్లలో మినుము, 397 హెక్టార్లలో పెసర పంట దెబ్బతిన్నాయి. కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఏడు మండలాల్లోని 46 గ్రామాలకు చెందిన 3,702 మంది రైతుల పొలాల్లో 3,620 హెక్టార్లలో వరి, ఒక హెక్టార్‌లో మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అంచనా వేశారు.

పంచ గుహాలయాలు

మొగల్రాజపురంలో ప్రాచీన చరిత్రకు సాక్ష్యాలుగా..



పీబీ సిద్ధార్థ జంక్షన్‌కు కూత వేటు దూరంలోని మొదటి గుహాలయం

● శైవ, వైష్ణవ కళాకృతులతో నిర్మాణం
● తర్వాత దశలో బౌద్ధ భిక్షువులకు ఆలవాలంగా గుహలు
● నేడు ఆదరణ లేక దీన స్థితికి చేరిన వైనం
● పర్యాటకంగా అభివృద్ధి చేయాలని స్థానికుల డిమాండ్

ప్రాచీన చరిత్రకు సాక్ష్యంగా మొగల్రాజపురంలోని పంచ గుహాలయాలు ఉన్నాయి. శైవ, వైష్ణవ కళాకృతులతో నిర్మించిన సముదాయాలు తర్వాత దశలో బౌద్ధ భిక్షువులకు ఆలవాలంగా మారాయి. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ గుహాలయాలు నేడు కనీస వసతులకు నోచుకోక దీన స్థితిలో ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

(ఆంధ్రజ్యోతి, మొగల్రాజపురం): ఏడవ శతాబ్దంలో చెక్కిన పంచ గుహాలయాలు మొగల్రాజపురంలో ఉన్నాయి. మొదటిది పి.బి.సిద్ధార్థ జంక్షన్‌కు కూత వేటు దూరంలో ఉంది. రెండోది దీనికి పడమర దిక్కున అదే కొండకు ఉంది. పక్కనే గార్డెన్‌ను అభివృద్ధి చేశారు. మూడవది ఇదే కొండకు ఉత్తర భాగంలో అట్లూరి పరమాత్మవీధిలో ఉంది. నాల్గవది మధు జంక్షన్ నుంచి శిఖామణి సెంటర్‌కు వెళ్లే దారిలో ఉన్న కొండకు ఉత్తర ముఖంగా ఉంది. ఐదవది పుష్పాహోటల్ నుంచి స్టేడియానికి వెళ్లే దారిలో రెడ్ సర్కిల్‌లో కొండకు పడమర ముఖంగా ఉంది. ఎంతో చరిత్ర కలిగిన ఈ ఐదు గుహాలయాలు నిరాదరణకు గురయ్యాయి. కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో సందర్శకులు ఇటువైపు కన్నెత్తి చూడటంలేదు. దీంతో చారిత్రక ఆనవాళ్లు కాలగర్భంలో కలిసిపోతున్నాయి.



గుహల సముదాయం


గుహ నెం-3

మొదటి, రెండవ గుహలు ఉన్న కొండకు దక్షిణ వైపు పైభాగంలో అట్లూరి పరమాత్మ వీధిలో మూడవ గుహ ఉంటుంది. మూడు మండపాలతో గుహల సముదాయంగా ఉంటుంది. గోడలపై జంతువుల ఆకారాలు చెక్కిన ఆనవాళ్లు ఉన్నాయి.

గంగానమ్మ రాతి విగ్రహం

గుహ నెం-5

పుష్పా హోటల్ సెంటర్ నుంచి స్టేడియం రోడ్డుకు వెళ్లే దారిలో కొండకు పడమర వైపు ఉంటుంది. మూడు గదులతో కూడిన ఈ గుహలకు రాతి మెట్లు ఉంటాయి. ఈ మెట్ల మీదగాపైకి వెళితే లోపల ద్వారపాలకుడు, ఖాళీగా ఉండే పీఠం ఉంటుంది. మెట్లకు దిగువున గంగానమ్మ రాతి విగ్రహం ఉంటుంది. స్థానికులు పెద్ద ఎత్తును పూజలు చేస్తుంటారు.



దుర్గమ్మ వెలిసిన స్థలంగా ప్రసిద్ధి

గుహ నెం-1


పీబీ సిద్ధార్థ జంక్షన్‌కు కూత వేటు దూరంలో ఉంది. గుహ లోపల పెద్ద హాలు ఉంటుంది. ఆ హాలులోని గర్భగుడి లాంటి గదిలో సింహ వాహనంపై మహిషాసురమర్ధిని అమ్మవారి ఉగ్రరూపం ఉంటుంది. దుర్గమ్మ మొదట ఇక్కడే వెలిసిందని, కాలక్రమేణా ఇంద్రకీలాద్రికి వెళ్లిందని ప్రచారం. ఈ గుహాలయం పక్కనే కొండను తొలిచిన చిన్న గుహ ఉంటుంది. దీని మధ్యలో బ్రహ్మ, విష్ణువు విగ్రహాలతో పాటు వాటి మధ్యలో శివలింగం కోసం ఉన్న పీఠం ఉన్నాయి. ఒక పక్కన సుబ్రహ్మణ్యేశ్వరుడు, నటరాజు, మరొక పక్కన వినాయకుడు, నాగేంద్రుడు ఉంటారు. పక్కనే ప్రాచీన తెలుగు లిపిలో ఒక శాశనం ఉంటుంది.

శ్రీకృష్ణుని లీలలు

గుహ నెం-2

మొదటి గుహకు పడమర వైపు ఇదే కొండకు కాస్త ఎత్తులో రెండవ గుహ ఉంటుంది. నాలుగు పలకలుగా చెక్కిన స్తంభాలతో మూడు గదులు ఉంటాయి. ఈ గుహల అంతర్భాగంలో శ్రీకృష్ణుని లీలలు చెక్కిన ఆనవాళ్లు ఉన్నాయి. మూడు గదుల్లో మూడు పీఠాలు ఉంటాయి. బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుని విగ్రహాలు ఈ పీఠాల మీద ఉండేవని ప్రచారం.





పది చేతులతో అమ్మవారి స్వరూపం

గుహ నెం-4

శిఖామణి సెంటర్‌లోని చిన్న కొండకు ఉత్తరం వైపు నాల్గవ గుహ ఉంటుంది. రెండు స్తంభాలతో మూడు గదులు ఉంటాయి. గుహ పైభాగంలో పది చేతులతో అమ్మవారి రూపం ఉంటుంది. కింద మూడు గదులపై ఏనుగులు, సింహాల ఆనవాళ్లు, వాటికి దిగువున స్తంభాలకు పైన బ్రహ్మ, శివపార్వతులు, విష్ణుమూర్తి, లక్ష్మీదేవి రూపాలు ఉంటారు. మూడు గదులకు రెండు వైపుల ద్వారపాలకులు రక్షణగా ఉంటారు. లోపల ఒక చేతిలో విరిగిన దంతంతో, మరొక చేతిలో పాత్రతో గణపతి ఉంటారు.

పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దాలి



మొగల్రాజపురం పంచ గుహాలయాలను పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దాలి. లేకపోతే అవి కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉంది. చారిత్రక ఆనవాళ్లను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. **-పటమట సతీష్, స్థానికుడు**

దుర్గగుడిలో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



దుర్గగుడిలో కృష్ణుడు విగ్రహానికి అభిషేకం చేస్తున్న ఆలయ ఈవో శీనానాయక్ దంపతులు



రాజగోపురం ఎదుట ఏర్పాటు చేసిన ఉట్టిని కొడుతున్న చిన్నారి కృష్ణుడు

ఇంద్రకీ లాద్రి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. కృష్ణుడి విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. గోమాతకు విశేష పూజలు జరిపారు. వివిధ రకాల ప్రసాదాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. ఈవో శీనానాయక్ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని, దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన పురాణ పండిట్ శ్రీకృష్ణావతార విశేషాలపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. సాయంత్రం ఇంద్రకీలాద్రిపై ఉట్టి కొట్టే వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ గోపురం ముందు ఉట్టి పాత్ర వద్ద స్థానాచార్యుడు శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో శీనానాయక్ కార్యక్రమంలో పాల్గొని ఉట్టి కొట్టారు. భవిష్యత్ తరాలకు సనాతన సంప్రదాయాలు తెలిసేలా ఇటువంటి వేడుకలు నిర్వహించే బాధ్యత దేవాలయాలకు ఉందని పేర్కొన్నారు.

వరదతో పత్తి పంటకు అపార నష్టం



దెబ్బతిన్న పంటను చూపుతున్న రైతు

జగ్గయ్యపేట రూరల్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామచంద్రునిపేట గ్రామంలో గండి వాగుకు వరద ముంచెత్తడంతో ఏడు ఎకరాలలో సాగు చేసిన పత్తి పంట నీట మునిగి దెబ్బతింది. గ్రామానికి చెందిన బొల్లు నాగేశ్వరరావు తొలకరి ముందుగా రావటంతో పత్తి పంట సాగు చేశారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో 60 రోజుల్లో ఏపుగా పెరిగింది. భారీ వర్షాలు, వరదతో పంట ముంపునకు గురైంది. రెండు రోజులకు పైగా వరద నీరు పత్తి పొలంలో ఉండటంతో మొత్తం పైరు చీకుపట్టి వడలిపోయింది. రూ. 2 లక్షల పెట్టుబడితో పంట వేశానని, వాతావరణం అనుకూలంగా ఉండటంతో పంట దిగుబడి అధికంగా ఉంటుందని ఆశిస్తున్న తరుణంలో అకాల వర్షాలతో పంట నాశనమైందని కంట తడి పెడుతున్నారు. వ్యవసాయాధికారులు కూడా పట్టించుకోవటం లేదని వాపోతున్నారు.

ఆశల యూపీక్స్

(5వ పేజీ తరువాయి)

వివరించారు. రూ.లక్ష పెట్టుబడికి ఏడాది తర్వాత రూ.2 లక్షలు ఇస్తామంటూ ప్రచారం చేశారు.

డిపాజిట్లుగా రూ.కోట్లు

2018-2024 డిసెంబరు వరకు 344 మంది నుంచి రూ.593 కోట్లను డిపాజిట్లుగా సేకరించారు. ఈ మొత్తం డిపాజిటర్లకు 1,953 బాండ్లు జారీ చేశారు. రూ.392 కోట్లను ఖాతాదారులకు తిరిగి చెల్లించారు. 183 మంది ఖాతాదారులకు రూ.201 కోట్లను చెల్లించకపోవడంతో వారంతా నష్టపోయారు. ఈ మొత్తం నగదు నుంచి నిడుమోలు వెంకట సత్యలక్ష్మీ కిరణ్ రూ.26.24 కోట్లను, నరసరావుపేటకు చెందిన మిట్టపల్లి రాజేంద్రబాబు, మరో వ్యక్తి కలిసి రూ.71.18 కోట్లను, కొత్తూరి వేణుగోపాలరావు రూ.27.26 కోట్లను, పేరం మాల్యాద్రి అండ్ కో రూ.10 కోట్లను దుర్వినియోగం చేసినట్టు గుర్తించారు. వారు కాకుండా మరో 121 మంది లాభాలు పొందినవారు రూ.66.75 కోట్లను దారి మళ్లించారు. మొత్తంగా రూ.201.05 కోట్లు దారి మళ్లినట్టు గుర్తించారు. ఆ తర్వాత చెల్లింపులు చేయలేక బోర్డు తిప్పేశాడు. ఇందులో పెట్టుబడి పెట్టిన పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన త్రిపురమల్లు శ్రీనివాసరావు, కలవకొల్లు దిలీప్‌కుమార్ సత్యనారాయణపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై క్రైం నెంబరు 114/2025 115/2025తో బీఎన్ఎస్ 61(2), 318(4), 316(2), 316(5), 338, 336(3), 340(2), 45, డిపాజిటర్ల రక్షణ చట్టంలోని సెక్షన్-5 కింద రెండు కేసులు నమోదు చేశారు. యూపీక్స్ నగదు లావాదేవీలను సాంకేతికంగా ఛేదించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న కిరణ్, రాజేంద్రబాబు అలియాస్ రాజు, మిట్టపల్లి రాజీవ్‌కృష్ణను పోలీసులు అరెస్టు చేశారు. మరో నిందితుడు మల్యాద్రిరెడ్డి బైపాస్ ఆపరేషన్ చేయించుకోవడంతో అరెస్టు చేయలేదు. ప్రస్తుతం నోటీసు మాత్రం జారీ చేశారు. నిందితుల నుంచి రూ.90 లక్షల విలువైన 354 గ్రాముల బంగారు ఆభరణాలు, 21 కిలోల వెండి ఆభరణాలు, ఎక్స్‌యూవీ కారు, బీఎండబ్ల్యూ బైక్, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నారు.

ఆస్తుల జప్తునకు రంగం సిద్ధం

నిందితులు నలుగురికి సంబంధించి మొత్తం రూ.20.09 కోట్ల విలువైన 49 ఆస్తులను పోలీసులు గుర్తించారు. అలాగే, ఈ నలుగురు, వారి కుటుంబ సభ్యుల పేర్లతో రూ.4.91 కోట్ల విలువైన 88 చరాస్తులను గుర్తించారు. కోర్టు అనుమతి తీసుకుని వాటిని జప్తు చేస్తామని పోలీసు కమిషనర్ తెలిపారు.

దర్యాప్తు అధికారులకు సత్కారం

రేయింబవళ్లు శ్రమించి కేసును ఛేదించిన పోలీసు అధికారులను పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు సత్కరించారు. ఉత్తర మండలం ఏసీపీ స్రవంతిరాయ్, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, పలివెల శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, పుల్లా చంద్రశేఖర్, ఎస్ఐలు, కానిస్టేబుళ్లకు నగదు పురస్కారం అందజేసి సత్కరించారు.

లాభాలను తిరిగి చెల్లించండి : సీపీ

'యూపీక్స్‌లో అధిక వడ్డీలకు ఆశపడి, పెట్టుబడులు పెట్టి లాభాలను తీసుకున్నవారు వాటిని వెనక్కి ఇవ్వాలి. ఎలాంటి అనుమతులు లేని సంస్థలో పెట్టుబడులు పెట్టడం తప్పు. పైగా అందులో నుంచి లాభాలను దగ్గర పెట్టుకోవడం ఇంకా తప్పు. యూపీక్స్ నుంచి లాభాలను పొందినవారు తిరిగి వాటిని చెల్లించాలి. లేకపోతే కేసులు నమోదు చేస్తాం.' అని సీపీ రాజశేఖరబాబు ఆదేశించారు.

బాధ్యతగా.. దసరా వేడుకలు

(5వ పేజీ తరువాయి)

ఏరియాల్లో షామియానాలు, వీఎంసీ దగ్గర దర్శన టికెట్ కౌంటర్లు, పున్నమిఘాట్ దగ్గర వీఐపీల వెహికల్స్ పాయింట్ నిర్వహణ, గాంధీ మున్సిపల్ కాలేజీలో ఉభయదాతలను బస్సు ద్వారా కొండపైకి చేర్చటం, కలెక్టర్ ఆఫీసు, స్టేట్ గెస్ట్‌హౌస్‌లో దర్శనం టికెట్ కౌంటర్లు, అగ్నిమాపక వాహనాలు, పరికరాలు, మెటల్ ఫ్రేమ్స్, ఫుట్‌ఫాల్ కెమెరాలు, ఫ్లెక్సీలు, సైన్‌బోర్డులు వంటి బాధ్యతలు అప్పగించారు.

- ఈ ఏడాది బుద్ధావారి పాయింట్, శృంగేరి షెడ్, నూతన ప్రసాదం పోటు భవనాల్లో ప్రసాదాల తయారీ కేంద్రాలను నిర్దేశించారు. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్‌తో ప్రతి రోజూ మూడు షిఫ్టుల విధానంలో లడ్డూలు తయారు చేయించాలి. ఎప్పటికప్పుడు కౌంటర్లకు తరలించే బాధ్యత ప్రసాదాల తయారీ విభాగానిది.
- అన్నదాన విభాగ సిబ్బంది శృంగేరి భవనంలో, కొత్త అన్నదాన భవనంలో ఆహారం తయారీ, సమయానికి పంపిణీ చేపట్టే బాధ్యతలు చూసుకోవాలి.
- శానిటేషన్ విభాగానికి కూడా బాధ్యతలు అప్పగించారు. కొండ దిగువన టోల్‌గేట్ నుంచి కొండ ఏరియాలు, ఘాట్లు, రోడ్లపై మూడు షిఫ్టుల విధానంలో 1,450 మందిని మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.
- కొండపైన, దిగువన, ఘాట్లలో మంచినీరు ఏర్పాటు చేసే బాధ్యతలను మంచినీటి విభాగానికి అప్పగించారు. వాటర్ ట్యాంకులను నిర్వహించటంతో పాటు క్లోరినేషన్ టెస్టింగ్ నిర్వహించాల్సి ఉంటుంది.
- సీతమ్మవారి పాదాల నుంచి కొండపైకి, బస్టేషన్, రైల్వేస్టేషన్లకు ఉచిత బస్సులను నడిపే బాధ్యతలను రవాణా విభాగానికి అప్పగించారు. పున్నమిఘాట్ నుంచి వీఐపీలకు, మీడియాకు కార్లు, మినీ వ్యాన్ల ఏర్పాట్లు, గాంధీజీ కాలేజీ దగ్గర ప్రత్యేక కుంకుమార్చన, చండీహోమంలో పాల్గొనే వారికి బస్సులు, అన్నదానం, ప్రసాదం కౌంటర్లు, మెస్‌లకు మినీ వాహనాలు నడపడం, వెహికల్ పాసులు జారీచేసే బాధ్యతలను రవాణా విభాగానికి అప్పగించారు.

మళ్లీ వరద

(5వ పేజీ తరువాయి)

క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.

ఉధృతంగా మునేరు

మునేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. శనివారం సాయంత్రం 4 నుంచి 5 గంటల సమయంలో 10.2 అడుగుల నీటిమట్టానికి వరద చేరుకుంది. దీంతో లింగాల కాజ్‌వేకు వరద తాకింది. మరో అడుగు పెరిగితే కాజ్‌వే మీదుగా వరద ప్రవహించే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఏపీ, తెలంగాణ మధ్య రాకపోకలు నిలిచిపోతాయి. మన దగ్గర వర్షాలు తగ్గినా.. తెలంగాణాలో వర్ష ప్రభావం కారణంగా మునేరుకు వరద చేరుతోంది. పోలంపల్లి ఆనకట్ట దగ్గర అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఇన్‌ఫ్లో 19,686, అవుట్‌ఫ్లో 19,478 క్యూసెక్కులుగా ఉంది. వరద ఇంకా పెరిగే అవకాశం ఉందని, నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కాజ్‌వే వద్ద రెవెన్యూ, పోలీసుల నిఘా ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటల సమయంలో 31 వేల క్యూసెక్కులకు వరద చేరింది. పాలేరు కూడా ఉధృతమవుతోంది. రాబోయే రెండు రోజుల్లో తెలంగాణాలో అత్యధిక వర్షపాతం ఉండే నేపథ్యంలో పాలేరు, కృష్ణానది పరివాహక గ్రామాల ప్రజలను స్థానిక నాయకులు, అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

సమస్యల స్టేడియం

(5వ పేజీ తరువాయి)

వద్ద ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.17 కోట్లు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి రూ.9 కోట్లు, 50 మీటర్ల పొడవుతో స్విమ్మింగ్‌పూల్ నిర్మాణానికి రూ.9 కోట్లు, ఇతరత్రా పనుల నిమిత్తం మొత్తంగా రూ.37 కోట్ల అంచనాలు రూపొందించారు. గో సంఘం వద్ద స్టేడియం కోసం కేటాయించిన భూమి ఏడేళ్లుగా ఖాళీగానే ఉండటంతో తుమ్మచెట్లు మొలిచాయి. మంత్రి కొల్లు రవీంద్ర చొరవ తీసుకుని ఇక్కడ స్టేడియం నిర్మిస్తామని చెబుతున్నారు.

చిగురిస్తున్న ఆశలు

తాజాగా స్టేడియం నిర్మాణ ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి పంపడంతో మచిలీపట్నం వాసుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. పాఠశాల స్థాయిలో ఏటా జరిగే క్రీడా పోటీలను గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించాల్సి వస్తోంది. అక్కడ ఏమైనా పోటీలు జరుగుతుంటే, మచిలీపట్నంలోని ప్రైవేట్ స్థలాలు లేదా విజయవాడలో నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మచిలీపట్నంలో స్టేడియం నిర్మిస్తే ఈ ప్రాంతంలోని క్రీడాకారులకు, కృష్ణా యూనివర్సిటీ లేదా అంతర్ యూనివర్సిటీల స్థాయిలో నిర్వహించే పోటీలకు ఆస్కారం ఏర్పడుతుందని క్రీడాకారులు కోరుతున్నారు.

మూడు రోజులు భారీ వర్షాలు

(5వ పేజీ తరువాయి)

ఈనెల 23, 24 తేదీల నాటికి ప్రకాశం బ్యారేజీకి 6 లక్షల క్యూసెక్కుల వరకు వరద నీరు చేరే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. శనివారం జిల్లాలో వర్షం కురవకపోవడంతో ఇప్పటికే నీటిలో మునిగిన వరిపైరు కొంతమేర బయటపడింది. ఇప్పటివరకు నీటిలో ఉన్న వరిపైరు నిలదొక్కుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 505

నేడు మెగా వైద్యశిబిరం

గుడివాడ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో కోతిబొమ్మ సెంటర్‌లోని డాక్టర్ ప్రభావతి గార్డెన్స్‌లో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు యలమంచిలి నాగేశ్వరరావు, జి.కిరణ్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ తిపిర్నేని లక్ష్మీ పెరుమాళ్లు, టి.ప్రభావతి, చలసాని రాయన్‌చౌదరి జ్ఞాపకార్థం డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. గుండె, నరాల సంబంధిత వ్యాధులకు, ఈసీజీ, టూడీ ఎకో, జనరల్ పరీక్షలు నిర్వహిస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

● మంత్రి నారా లోకేశ్‌ను కోరిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



మంత్రి నారా లోకేశ్‌తో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రి నారా లోకేశ్‌ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. శనివారం ఉండవల్లిలో లోకేశ్‌ను ఆయన కలిశారు. అభివృద్ధి పనులపై తయారు చేసిన అంచనాల నివేదికలు, పలు సమస్యలపై వినతులను అందజేశారు. సమస్యల పరిష్కారానికి లోకేశ్ సానుకూలంగా స్పందించారని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తానని సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలోని కౌతవరం-డోకిపర్రు రహదారి, నందివాడ మండలంలోని పోలుకొండ రహదారి, గుడివాడ-కంకిపాడు, మోటూరు-రుద్రపాక రహదారుల అభివృద్ధికి అంచనాల నివేదికను అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి సహకరించాలని, నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 98 పాఠశాలల భవనాలకు అత్యవసరంగా మరమ్మతులు చేయించాలని, ప్రభుత్వ ఐటీఐ కళాశాలను అప్‌గ్రేడ్ చేయాలని, గుడ్లవల్లేరు మండలంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న సచివాలయ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయాలని పేర్కొన్నట్టు తెలిపారు. అక్కినేని నాగేశ్వరరావు కళాశాల కమిటీ సభ్యులు కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనాలని లోకేశ్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు.

కులమతాలకు అతీతుడు అంబేడ్కర్

● నెహ్రూచౌక్‌లో విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శంకుస్థాపన

గుడివాడ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కులమతాలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అతీతుడని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం నెహ్రూచౌక్ సెంటర్‌లో అంబేడ్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సెప్టెంబర్ 10వ తేదీకి విగ్రహం వస్తుందని, 30వ తేదీన విగ్రహావిష్కరణ చేస్తామని ఆయన ప్రకటించారు. ఎమ్మెల్యేకు జైబీమ్ వెల్ఫేర్ సొసైటీ, అంబేడ్కర్ అభిమాన సంఘాలు ధన్యవాదాలు తెలిపాయి. ఐఎఫ్ఎస్ మాజీ అధికారి కాకొల్లు భస్కారరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డు చైర్మన్ చాట్రగడ్డ రవి, నాయకులు వాసే మురళి, కొడాలి రామరాజు, జగన్మోహనరావు, అంబేడ్కర్ అభిమాన సంఘాల నాయకులు పొంగులేటి జయరాజు, మెండా కిరణ్, కృష్ణారావు, రారాజు, దారా రమేష్, గద్దం ప్రకాష్‌దాసు, డేవిడ్, ఏసుపాదం, మోజెస్, గుడివాడ జోన్స్, కంచర్ల సుధాకర్, వెంకటగిరి, జైబీమ్ సొసైటీ సభ్యులు, నాగహరియన సేన బౌద్ధబృందం పాల్గొన్నారు.



స్త్రీ శక్తి పథకం అమలు చేసినందుకు కృతజ్ఞతగా డోకిపర్రులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

కూటమి ప్రభుత్వానికి మహిళల కృతజ్ఞతలు

గుడ్లవల్లేరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం అమలుచేసి, ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కృతజ్ఞతగా శనివారం డోకిపర్రులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు వీరమాచనేని శివప్రసాద్, సర్పంచ్ గోసాల జ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ చింతపల్లి శివారెడ్డి, మైనేని బెనర్జీబాబు, చిలక నాగరాజు, మార్కెటింగ్ కమిటీ డైరెక్టరు తెల్లాకుల నాగలక్ష్మి, జుజ్జువరపు మహాలక్ష్మి, జానీ, సజ్జా నందకుమార్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో కాలనీలో చెత్త తొలగించాలి



చెత్తను చూపుతున్న సీపీఎం మండల కార్యదర్శి ఆర్సీపీ రెడ్డి

గుడివాడ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మల్లాయిపాలెం శివారు టిడ్కో కాలనీలోని రహదారులు చెత్తతో నిండి దుర్వాసన వెదజల్లుతున్నాయని, వెంటనే చెత్తను తొలగించాలని సీపీఎం మండల కార్యదర్శి ఆర్సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన కాలనీలో చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను పరిశీలించారు. గతంలో స్పందన కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళితే వారానికి రెండుసార్లు చెత్త ఎత్తాలని, అందుకు పారిశుధ్య కార్మికులను మున్సిపల్ అధికారులు నియమించాలని ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. కానీ ఎక్కడ చెత్త అక్కడే ఉంటోందని, ఈగలు, దోమల కారణంగా విషజ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా పారిశుధ్య కార్మికులను కేటాయించాలని డిమాండ్ చేశారు. నాయకురాలు వనజ పాల్గొన్నారు.



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

దేశం గర్వించదగ్గ నేత వాజ్‌పేయి

గుడివాడ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశం గర్వించదగ్గ నేత అని, రాజకీయ నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణ, గుత్తికొండ శ్రీరాజబాబు అన్నారు. శనివారం వాజ్‌పేయి 8వ వర్ధంతిని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి రామినేని, గుత్తికొండ శ్రీరాజబాబు నివాళులర్పించారు. మాచర్ల రామకృష్ణ, శలంకాయల లీలాకుమారి, సూరే గాంధీ, యర్రపోతు అర్జున్, బోనం గోపిక, శలంకాయల మురళి, కొత్త కిరణ్, రాంప్రసాద్ పాల్గొన్నారు.





గుడివాడ, అంగలూరు, తోట్లవల్లూరులో శ్రీకృష్ణుడిని ఊరేగిస్తున్న భక్తులు

కృష్ణాష్టమి వేడుకలు

గుడివాడ/గుడివాడ రూరల్/ గుడ్లవల్లేరు/ నందివాడ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కృష్ణాష్టమి సందర్భంగా శనివారం గుడివాడ ఏలూరు రోడ్డులోని శ్రీకృష్ణమందిరంలో వేడుకలను నిర్వహించారు. కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. యాదవ సంఘం జెండాను సంఘ పెద్దలతో కలిసి మాజీ మంత్రి కఠారి ఈశ్వర్‌కుమార్ ఆవిష్కరించారు. కృష్ణుడి నగరోత్సవాన్ని శోభాయమానంగా నిర్వహించారు. యాదవ సంఘం పట్టణాధ్యక్షుడు డొక్కు రాంబాబు, గొర్ల శ్రీను, మెరుగుమాల కాళీ, జడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, లోయ రాజేష్, కుంభం నాగమణి, ఆర్పీఎల్ నరసింహారావు, లోయ వరాలు, వేడుకల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గుడివాడ మండలంలోని గుంటా కోడూరు, పర్నాస, సీపూడి, రామన్నపూడి గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిపారు. యువత సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కోలాహలంగా జరుపుకొన్నారు. నందివాడ మండలం పోలుకొండ, తమిరిశ, నందివాడ, కుదరవల్లి గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. కుదరవల్లిలో మాజీ సర్పంచ్ మసిముక్కు వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. కుదరవల్లి చెట్ల వద్ద నుంచి టీడీపీ నాయకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో వేదపండితులచే కృష్ణ భగవానుడికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ మార్కెట్ యార్డు చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, చేకూరు జగన్మోహనరావు, టీడీపీ మండల నాయకులు, యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు. గుడ్లవల్లేరు మండలం అంగలూరులో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊరేగించారు. గుడ్లవల్లేరు, పెంజంద్ర గ్రామాల్లోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయాల్లో అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. డోకిపర్రులో అభిషేకాలు నిర్వహించారు.



పామర్రులో రాధాకృష్ణుల అలంకరణలో సందడి చేస్తున్న చిన్నారులు

పామర్రు నియోజకవర్గంలో..

పామర్రు/కూచిపూడి/తోట్లవల్లూరు/పెదపారుపూడి: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పామర్రు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. నిమ్మకూరు ఏపీఆర్జేసీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులతో శ్రీకృష్ణుడుకి పూజలు చేయించి, ఉట్టి కొట్టించారు. మొవ్వ మండలం భట్లపెనుమర్రు శివారు మల్లికార్జునపురం, కారకంపాడు, మొవ్వ గ్రామాల్లో యాదవ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. చినముత్తేవి, నిడుమోలు, కూచిపూడి సిద్ధేంద్ర కళాపీఠంలోనూ వేడుకలు నిర్వహించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు. నిడుమోలు, మొవ్వ గ్రామాల్లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పాల్గొన్నారు. నిడుమోలు యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సత్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి శ్రీకృష్ణ యాదవ్, పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు. పెదపారుపూడి చెరువుగట్టు సెంటర్‌లోని కృష్ణమందిరంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పూజలు చేశారు. అనంతరం గ్రామంలో కృష్ణ మందిర కమిటీ వారు అన్నసమారాధన నిర్వహించారు. టీడీపీ సీనియర్ నేత నాగనబోయిన గాంధీ, పసునూరి ప్రసాద్, బాబీ, నగుళ్ల శ్రీరాములు, శాయల వాసు, నాగనబోయిన గడ్డి శ్రీనివాస్, దగాని లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు. వెంట్రప్రగడ, చినపారుపూడి, భూషణగుళ్ల గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. తోట్లవల్లూరు లైన్‌బాజరులో యాదవుల రామాలయం వద్ద శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ట్రాక్టర్‌పై శ్రీకృష్ణుడి విగ్రహాన్ని అందంగా అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. అధిక సంఖ్యలో గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.



నిడుమోలులో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

చిరస్మరణీయుడు సర్దార్ గౌతు లచ్చన్న



గుడివాడలో గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ముడా చైర్మన్ మట్టా ప్రసాద్, మునిసిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కమిషనర్ మనోహర్, కౌతవరంలో నివాళులర్పిస్తున్న నాయకులు

గుడివాడ/గుడ్లవల్లేరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న చిరస్మరణీయుడని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం లచ్చన్న జయంతి సందర్భంగా పాత సంతబజారులోని విగ్రహానికి ముడా చైర్మన్ మట్టా ప్రసాద్‌తో కలిసి ఆయన నివాళులర్పించారు. ఇచ్ఛాపురం నుంచి మద్రాసు వరకు దున్నేవాడికి భూమి ఇవ్వాలని లచ్చన్న పాదయాత్ర చేశారన్నారు. నాయకులు సత్యనారాయణ, జగన్మోహనరావు, యార్లగడ్డ సుధారాణి, మరీదు రోహిణ్‌కుమార్, శొంఠి అయ్యప్ప, మరీదు కరుణ, దేవరపల్లి కోటి, మానం రమేష్, కనకారావు, బత్తిన భద్రాచలం, సీతారామయ్య, హరి, చింతా రామచంద్ర, పలగాని నాగేశ్వరరావు, బీసీ సంఘాలు నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ నివాళులర్పించారు. అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, అకౌంట్స్ అధికారి జి.టి.నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు. గుడ్లవల్లేరు మండలం కౌతవరంలో గౌతు లచ్చన్న జయంతి వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని ఆయన విగ్రహానికి చిట్టిబొమ్మ నరసింహారావు, లక్ష్మణరావు, బొబ్బా నరసింహారావు, డీసీ వైస్‌చైర్మన్ పోతురాజు, ఈడే కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ యుగంధర్, ఈడ్పుగంటి పిచ్చేశ్వరరావు, శేఖర్ నివాళులర్పించారు. డోకిపర్రులో టీడీపీ నేతలు గౌతు లచ్చన్న చిత్రపటానికి నివాళులర్పించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

పమిడిముక్కల, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): పేదలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునేందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేస్తున్న చంద్రబాబునాయుడుకు ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా కోరారు. కపిలేశ్వరపురానికి చెందిన చింతగుంట ప్రభాకరరావు, మహ్మద్ బాజీకి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.31,192, రూ.41,870 చెక్కులను శనివారం వారి నివాసాల వద్ద ఎమ్మెల్యే అందజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు.

అండర్‌పాస్‌ల వద్ద సమస్యలు పరిష్కరించండి

● ఎన్‌హెచ్ అధికారులతో ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పమిడిముక్కల, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): తాడంకి అండర్‌పాస్, సర్వీస్ రోడ్లలో ప్రమాదకర గుంతలు ఉండి, చిన్నపాటి వర్షానికి నీరు నిలిచి ఉంటోందని సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎన్‌హెచ్ అధికారులను ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా కోరారు. అండర్‌పాస్‌లో నీరు నిల్వకుండా డ్రెయినేజీ ఏర్పాటుచేసి వర్షాలు తగ్గగానే రోడ్లు, అండర్‌పాస్‌లో గుంతలు పూడ్చుతామని ఎమ్మెల్యేకు హైవే అధికారులు తెలిపారు. శనివారం అండర్‌పాస్ వద్దకు హైవే అధికారులను ఎమ్మెల్యే పిలిపించారు. సమస్యను వారికి ప్రత్యక్షంగా చూపారు. మచిలీపట్నం- విజయవాడ జాతీయ రహదారిలో తాడంకి, కురుమద్దాలితో పాటు ఇతర గ్రామాల పరిధిలోని అండర్‌పాస్‌లలో సమస్యలను జాయింట్ కలెక్టర్, జాతీయ రహదారుల పీడీల దృష్టికి తీసుకెళ్లానని, వెంటనే పరిష్కరించాలని కోరానని ఎమ్మెల్యే తెలిపారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

పమిడిముక్కల, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మంటాడలో అలివేలు మంగా పద్మావతి సమేత వైకుంఠ వేంకటేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రావణ మాసం 4వ శనివారం కావడంతో ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. సాయిపురం గ్రూపు దేవస్థానముల ఈవో కేవీఎస్ సాయిబాబు, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎ.రామ్మోహనరావు, ఆలయ ఈవో సీహెచ్ హరిదుర్గా నాగేశ్వరరావు సేవలందించారు.

గణనీయంగా తగ్గిన వరద



పాములలంకకు పడవపై వెళుతున్న ప్రజలు

తోట్లవల్లూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కృష్ణానది పాయల్లో శనివారం వరద గణనీయంగా తగ్గింది. వరద ప్రవాహం వేగంగా తగ్గటంతో లంక గ్రామాల ప్రజలు, రైతులు పడవలపై స్వేచ్ఛగా రాకపోకలు సాగిస్తున్నారు. రేవుల వద్ద అధికారుల ఆంక్షలూ తొలగాయి.

సత్యనారాయణస్వామి ఆలయ అభివృద్ధికి రూ.1.25 లక్షల విరాళం

గుడ్లవల్లేరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయ గోపుర పునఃప్రతిష్ఠ, ఆలయ ఆధునీకరణ పనులను నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన ఎస్ఈఆర్ఎం హైస్కూల్ పూర్వ విద్యార్థులు(1991-92 పదో తరగతి బ్యాచ్) ఆలయ అభివృద్ధి పనులకోసం రూ.1.25 లక్షల విరాళాన్ని శనివారం అందజేశారు. నగదును ఎస్ఈఆర్ఎం విద్యాసంస్థల అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావుకు వారు అందజేశారు.

ఐనపూరు హైస్కూల్‌కు కంప్యూటర్ అందజేత

పమిడిముక్కల, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఐనపూరు హైస్కూల్‌కు నారాయణపురానికి చెందిన కూచిభట్ల వెంకటేశ్వర అవధాని జ్ఞాపకార్థం ఆయన కుమారులు కిరణ్‌కుమార్, పవన్‌కుమార్ రూ.20వేల విలువైన కంప్యూటర్‌ను బహూకరించారు. దాతలకు హెచ్ఎం తమ్మన వేణుగోపాలరావు, ఎస్ఎంసీ చైర్మన్ దూడల నాగ దుర్గాభవాని, సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

సేవకు ప్రశంస

గుడివాడ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): విధుల్లో ఉత్తమ సేవలందించినందుకు గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, విఘ్నేశ్వరస్వామి దేవస్థానం ఈవో వై.శ్రీనివాసరావు(వాసు), గుడివాడ రూరల్ సీఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు మచిలీపట్నం కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్యదిన వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. శనివారం వారిని పలువురు అభినందించారు.

మొవ్వ క్షేత్రయ్య జూనియర్ కళాశాల అధ్యాపకులకు..

కూచిపూడి: ఉత్తమ ఫలితాల సాధనకు చేసిన కృషికి మొవ్వ క్షేత్రయ్య జూనియర్ కళాశాలకు చెందిన అధ్యాపకులు అప్పికట్ల వాసుబాబు, చలమలశెట్టి ఆనంద్ లక్ష్మీనారాయణను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. వారిని ప్రిన్సిపాల్ డి.సత్యనారాయణ, అధ్యాపకులు, సిబ్బంది శనివారం అభినందించారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 505



జలధీశ్వరస్వామి సేవలో ట్రాన్స్‌పోర్టు కమిషనర్

ఘంటసాల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : బాలపార్వతీ సమేత జలధీశ్వరస్వామిని రీజినల్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శివరామప్రసాద్ శనివారం దర్శించుకున్నారు. అర్చకులు చావలి కృష్ణకిషోర్ ప్రత్యేక పూజలు చేయించారు. దేవాలయ ప్రశస్త్యాన్ని, స్వామివారి వైభవాన్ని కమిషనర్‌కు వివరించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకట రామకృష్ణ ఆయనను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మచిలీపట్నం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జె.నారాయణ స్వామి పాల్గొన్నారు.



చంద్రబాబును కలిసిన వేదవ్యాస్

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : సీఎం చంద్రబాబును విజయవాడలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాజా రాజకీయాలపై వారు చర్చించారు.

తగ్గుముఖం పట్టిన వరద

అవనిగడ్డ రూరల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : నిన్నటి వరకు ఐదు లక్షల క్యూసెక్కుల వరద నీటితో దివిసీమ ప్రాంతవాసులు తల్లడిల్లిపోగా, శుక్రవారం రాత్రి నుంచి వరద నీరు తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకున్నారు. వరద నీటి మట్టం ప్రస్తుతం 14 అడుగులకు చేరుకుంది. ప్రతి ఏటా వరదల సమయంలో తమ పరిస్థితి ఇంతేనా అని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

ఘంటసాల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : లంకపల్లి గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో యార్లగడ్డ శివరామకృష్ణ - జయలక్ష్మిల కుమారుడు యార్లగడ్డ వెంకట కిరణ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. 475 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందజేశారు. వైద్యశిబిరాన్ని మండలి వెంకట్రామ్ ప్రారంభించారు. టీడీపీ నేతలు పరుచూరి సుభాష్ చంద్రబోస్, కొమ్మారెడ్డి లీలా కృష్ణయ్య, యార్లగడ్డ వీరభద్రరావు, గువ్వాబత్తిన నాగేశ్వరరావు, దిరిశం వెంకట్రావు, గుత్తికొండ వరప్రసాద్, కనుమూరి సుబ్రహ్మణ్యం, కొల్లూరి సాయిరామ్ పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో నేత్రపరీక్షలు

చల్లపల్లి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి లయన్స్‌క్లబ్ వీఆర్‌కె నగర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర పరీక్షా శిబిరం జరిగింది. శిబిరంలో డాక్టర్ వెంకటరావు రోగులను పరీక్షించి పలువురికి ఐఓఎల్ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి గుడూరులోని సాయి నేత్రాలయంలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించనున్నారు. శిబిరాన్ని క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ముమ్మనేని నాని, వరదా హరిగోపాల్, కోశాధికారి నర్రా సాయిబాబు, అంబటి శంకరరావు పర్యవేక్షించారు.

ఎస్సై రాజేష్‌కు సత్కారం

నాగాయలంక, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నంలో జరిగిన 79 స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు చేతుల మీదుగా ఎస్సై కె.రాజేష్, కానిస్టేబుల్ పి.వేణుగోపాలస్వామి ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం స్టేషన్‌లో వారిని సిబ్బంది ఘనంగా సత్కరించారు.

కొత్త వ్యక్తులు సంచరిస్తే సమాచారం అందించండి

కోడూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): తీర ప్రాంత గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని పాలకాయితిప్ప మెరైన్ సీఐ సురేష్ రెడ్డి తెలిపారు. ఉల్లిపాలెం గ్రామ పంచాయతీ వద్ద సామాజిక చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫారెస్ట్ అధికారులు సత్యనారాయణ, వీఆర్వో గోపాలకృష్ణ, వీపీఏ గోపిచంద్, సంఘమిత్ర సభ్యులు మోషే, మెరైన్ ఎస్సై ఉజ్వల్ కుమార్, రైటర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

మండలి కృష్ణారావుకు నివాళి

నాగాయలంక, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): శత జయంతి వేడుకలు సందర్భంగా 12వ రోజు శనివారం నాగాయలంకలోని మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి కమిటీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, మెండు లక్ష్మణరావు, బండ్రెడ్డి నాగ మల్లిఖార్జునరావు, బండ్రెడ్డి హరి, గుడివాక శివాజీ, ఉప్పల ప్రసాద్, అంబటి శ్యామ్ ప్రసాద్, రేవు సువర్ణరాజు, మాదివాడ అర్జునరావు, చిట్టా శ్రీనివాసరావు, బండ్రెడ్డి బాలకష్ణ, తాడేపల్లి వెంకట పాపారావు, షేక్ జానీ, బండ్రెడ్డి బోసు, తలశిల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



వి.రుద్రవరం పాఠశాలకు ర్యాక్, ఎల్ఈడీ టీవీ వితరణ

ఘంటసాల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వెనిగళ్ల రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. వి.రుద్రవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు తూము దిలీప్ పుస్తకాలు పెట్టుకునే ర్యాక్‌ను, డాక్టర్ తూము ధీరజ్ ఎల్ఈడీ టీవీని సర్పంచ్ చేతులమీదగా పాఠశాలకు శనివారం అందజేశారు. మొవ్వ గ్రామపంచాయతీ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు తూము అంబేడ్కర్, గ్రామ ప్రముఖులు తూము దాసు, ఉపాధ్యాయులు దేవి, మోహన్ వంశీ పాల్గొన్నారు.



కోనేరుసెంటరులో కృష్ణాష్టమి వేడుకల్లో మంత్రి రవీంద్ర



బంటుమిల్లి కొమ్మారెడ్డి హైస్కూల్‌లో..



పెడన విశ్వభారతి హైస్కూల్‌లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

వైభవంగా శ్రీకృష్ణాష్టమి

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : శ్రీకృష్ణుని రాజనీతిజ్ఞత నేటి పాలకులకు మార్గదర్శకమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కోనేరుసెంటర్‌లో శనివారం రాత్రి జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ధర్మాన్ని పరిరక్షించేందుకు కృష్ణావతారంలో ఎన్నో అద్భుతాలు జరిగాయన్నారు. బచ్చుల అనిల్‌కుమార్, బచ్చుల బోసుబాబు, మరకాని పరబ్రహ్మం, జనసేన నాయకుడు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర గోపూజ, శ్రీకృష్ణుని ప్రత్యేక అర్చనల్లో పాల్గొన్నారు. సాంస్కృతిక ఆకట్టుకున్నాయి. బలరామునిపేటలో జిల్లా గ్రంథాయల సంస్థ మాజీ అధ్యక్షుడు రొండి కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో, ఈడేపల్లిలోని ఇ స్కాన్ స్కూల్‌లో మాజీ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సిడింబి అగ్రహారంలోని నారాయణస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు వేషధారణలతో ఆకట్టుకున్నారు. కోనేరు సెంటర్‌లో ఉట్టి కొట్టి, గోపూజలు నిర్వహించారు. విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో సర్కిల్ పేటలోని సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. విశ్వహిందూపరిషత్ కార్యదర్శి వర్రె రాజశేఖర్, జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ శర్మ, గరుడసేవ అధ్యక్షురాలు



కోడూరులో..



చల్లపల్లి గీతామందిరంలో



ఈడేపల్లి సత్యసాయి మందిరంలో

చిట్టి కుమారి, లత, తులసి, వసుంధర, తదితరులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జి.వి.కృష్ణారావు, ప్రధాన అర్చకుడు ముక్తేవి శేషభట్టాచార్యులు పర్యవేక్షించారు. ఈడేపల్లిలోని సత్యసాయి మందిరంలో శనివారం రాత్రి నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థుల వేషధారణలు అందర్నీ ఆకట్టుకున్నాయి. విజేతలకు పోతుకూచి ఆంజనేయ కుమార్ బహుమతులు అందజేశారు. **పెడన** : పట్టణంలోని కళాంజలి స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. బాలురు చిన్నికృష్ణుని



చల్లపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో

వేషధారణతో, బాలికలు గోపికల వేషధారణలతో సందడి చేశారు కోలాట నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. చిన్నారులకు ప్రిన్సిపాల్ కె. దిలీప్‌కుమార్, కరస్పాండెంట్ ప్రసన్నలక్ష్మిలు బహుమతులు అందజేశారు. విశ్వభారతి హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అన్నవరం దేవస్థానంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఇచ్చినశ్రీకృతిని సత్కరించారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ అనుముకొండ గౌరీప్రసాద్ పర్యవేక్షించారు. **బంటుమిల్లి** : మండలంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పెదతుమ్మిడిలో రుక్మిణి కల్యాణం, ముల్లపర్రు, బంటుమిల్లి, మణిమేశ్వరం, కొర్లపాడు, అర్తమూరు, కంచడం గ్రామాల్లో, కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిపారు. కొమ్మారెడ్డి స్కూల్ డైరెక్టర్ శోభ, యంగ్ డైరెక్టర్ చైతన్య , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి** : శ్రీకృష్ణాష్టమి వేడుకలు పడమర వీధి యాదవ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం చల్లపల్లిలో ఘనంగా జరిగాయి. పోతురాజు గుడి వద్ద



కోనేరుసెంటర్‌లో గోపూజ చేస్తున్న మహిళలు

శ్రీకృష్ణుని విగ్రహానికి మహిళలు పూజలు చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండిపై శ్రీకృష్ణుని విగ్రహాలు ఉంచి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో మహిళలు, యువకులు, చిన్నారులు సందడి చేశారు. కొలుసు రాము, గొరిపర్తి పూర్ణచంద్రరావు, గొరిపర్తి సంపత్‌కుమార్, శివరామకృష్ణ, డొక్కు సుబ్బారావు, సాంబయ్య తదితర యాదవ యూత్ సభ్యులు పర్యవేక్షించారు. శ్రీఆర్యవైశ్య సంఘ భవనంలోని గీతామందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు రాధాకృష్ణుల వేషధారణ వేయించి వారికి బహుమతులు అందజేశారు. శ్రీకృష్ణునికి 108 రకాల పదార్థాలతో నివేదన చేసి పూజలు చేశారు ఉయ్యాల సేవ నిర్వహించారు. మహిళా భక్త బృందం గీతాపారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. వాసవీ మహిళా మండలి ప్రతినిధులు సుజాత, మౌనిక, నిఖిల, అనూష, హారిక, నాగమణిలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష కార్యదర్శులు అన్నవరపు పాండురంగారావు, వరదా హరిగోపాల్, వరదా నాగమణి తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ రూరల్** : వేకనూరులో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుండాబత్తిన గీతా కృష్ణ దంపతుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. **నాగాయలంక** : స్కాలర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు కృష్ణులు, రాధా వేషధారణలతో అలరించారు. ఉట్టి కొట్టి అనందాన్ని పంచుకున్నారు. **ఘంటసాల** : ఘంటసాలలోని ద్వారకాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో ఊరేగించారు. ఆలయ కమిటీ పెద్దలు, యాదవ సామాజిక వర్గీయులు పాల్గొన్నారు. **కోడూరు** : జీవి.అకాడమీ స్కూల్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కన్నులపండువగా నిర్వహించారు. రుక్మిణి, సత్యభామ, శ్రీకృష్ణుని వేషధారణతో ఉట్టికొట్టే కార్యక్రమం అబ్బురపరిచింది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పీఏసీఎస్ అధ్యక్షులకు ఎమ్మెల్యే మండలి సత్కారం

అవనిగడ్డ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : పీఏసీఎస్ అధ్యక్షులు రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. నియోజకవర్గంలోని 30 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నూతన త్రిసభ్య కమిటీ ప్రతినిధులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. తూర్పుకృష్ణా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, కూటమి నేతలు మండలి వెంకట్రామ్, నందూరి రాజేంద్ర కుమార్, టివి.గిరి, రాయపూడి వేణుగోపాలరావు బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, తుమ్మల చౌదరిబాబు, యాసం చిట్టిబాబు, నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, భోగాది చంద్రశేఖర్, దొండపాటి శ్రీనివాస రావు, వేములపల్లి శ్రీహరి, జోషి, గుడివాక శివాజీ, శోభిల ఏడుకొండలు, సనకా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత విక్కుర్తి పాత ఎడ్లంక సందర్శన



అవనిగడ్డ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : వరదల కారణంగా బాహ్య ప్రపంచంతో సంబంధం తెగిపోయిన పాత ఎడ్లంక గ్రామాన్ని విక్కుర్తి వీరరాఘవయ్య ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, ట్రస్ట్ ప్రతినిధి విక్కుర్తి రాంబాబు, పులిగడ్డ చంద్ర, భూపతి నాంచారయ్య, బర్మా బుజ్జి, బర్మా శ్రీనివాసరావు, రాజా, పున్నయ్య చౌదరి పాల్గొన్నారు.

కొల్లిపరకు డీసీఎంఎస్ చైర్మన్ రామకృష్ణ నివాళి



మచిలీపట్నం టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం అభివృద్ధికి కొల్లిపర వెంకట రమణయ్య నాయుడు చేసిన సేవలు అజరామరంగా నిలిచిపోయాయని డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ అన్నారు. వెంకటరమణయ్య నాయుడు జయంతి సందర్భంగా శనివారం రేవతి సెంటర్‌లోని ఆయన విగ్రహానికి బండి రామకృష్ణ పూలమాలలు నివాళులర్పించారు. జనసేన నాయకులు గడ్డం రాజు పాల్గొన్నారు.

మండలి వెంకట్రామ్ పరామర్శ

ఘంటసాల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఘంటసాల మండలానికి చెందిన పలువురిని శనివారం జనసేన నాయకులు మండలి వెంకట్రామ్ టీడీపీ నాయకులతో కలసి పరామర్శించారు. లంకపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెనుమాక సుదర్శనరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న ఆయనను పరామర్శించారు. ఘంటసాల దిరిశంవాని దళితవాడకు చెందిన టీడీపీ సాంస్కృతిక విభాగం నాయకులు దిరిశం బాలకోటయ్య సోదరుడు దిరిశం వాసు ఇటీవల గుండె సంబంధిత సమస్యతో చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించారు. టీడీపీ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, యార్లగడ్డ వీరభద్రరావు, కొమ్మారెడ్డి లీలా కృష్ణయ్య, దిరిశం వెంకట్రావు, గువ్వాబత్తిన నాగేశ్వరరావు, జనసేన నాయకులు రెడ్రోతు భాను, బాబు రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బందరు వాసి విజయవాడలో అనుమానాస్పద మృతి

పాయకాపురం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన విజయవాడలోని వాంబేకాలనీలో శనివారం జరిగింది. మచిలీపట్నానికి చెందిన మందపాటి ఏసుబాబు(37) రెండు ఏళ్ల క్రితం బెజవాడ వచ్చి వాంబే కాలనీలో ఉంటున్నాడు. మూడేళ్ల క్రితం భార్య చనిపోవడంతో ఒంటరిగా ఉంటున్నాడు. శనివారం రేషన్ డీలర్ షాపు తీసేందుకు రాగా లోపల తాళం వేసి ఉంది. డీలర్ షట్టర్‌ను బలవంతంగా లేపి చూడగా ఏసుబాబు లోపల నిర్జీవంగా పడి ఉన్నాడు. అప్పటికే మృతి చెంది ఉండటంతో నున్న రూరల్ పోలీసులకు డిపో డీలర్ సమాచారం ఇచ్చాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సర్దార్ గౌతు లచ్చన్న సేవలు నిరుపమానం

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం సర్దార్ గౌతు లచ్చన్న చేసిన కృషి ఎనలేనిదని గౌతులచ్చన్న సేవలు అజరామరంగా నిలిచి పోయాయని జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి జి.రమేష్ అన్నారు. కలెక్టరేట్ లో శనివారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని ప్రభుత్వ అధికారులు నిర్వహించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఎం.ఫణిదూర్జటి, కలెక్టరేట్‌లోని అధికారులు నారాయణ, శ్యామ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లోని లచ్చన్న విగ్రహానికి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కొనకళ్ళ బుల్లయ్య, ఎ గోపు సత్యనారాయణ, మోటమర్రి బాబాప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, లంకే నారాయణ ప్రసాద్, గుమ్మడి విద్యాసాగర్, కరెడ్ల సుశీల, నివాళులర్పించారు. **మచిలీపట్నం క్రైమ్** : క్యాంపు కార్యాలయంలో గౌతు లచ్చన్న చిత్రపటానికి ఎస్పీ ఆర్ గంగాధరరావు నివాళులర్పించారు. క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పెడన** : బస్టాండ్ సెంటర్‌లో శనివారం నిర్వహించారు. లచ్చన్న చిత్రపటానికి గౌతు లచ్చన్న విగ్రహ కమిటీ అధ్యక్షుడు బెజవాడ నాగరాజు, టీడీపీ నాయకులు హమీదుల్లా, కాంగ్రెస్ నాయకుడు సిహెచ్‌వి అప్పారావు, బీజేపీ నాయకులు కట్టా జ్యోతీశ్వరరావు, మామిడి లక్ష్మీనారాయణ, కొల్లూరి రాధాకృష్ణ, వైసీపీ నాయకులు పిచ్చిక



గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న కొనకళ్ల

సతీష్, వీరంకి నరసింహారావు తదితరులు నివాళులర్పించారు. **చల్లపల్లి** : గౌతు లచ్చన్న సామాజిక న్యాయం కోసం పోరాడి ప్రజలకు అండగా నిలిచారని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్ అన్నారు. మండల టీడీపీ ఆధ్వర్యంలో గౌతు లచ్చన్న 116వ జయంతి ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు పైడిపాముల స్వప్న, డైరెక్టర్లు వేముల హరికృష్ణ, షేక్ ఇబ్రహీం, నేతలు రావి చిట్టి, కొడాలి మురళి, మోర్ల శివ, తాతా ప్రదీప్, షేక్ సిలార్, వేముల శేషగిరిరావు, బి.కనకదుర్గ, అనగాని నాగేశ్వరరావు, కోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **కోడూరు** : గౌతు లచ్చన్న 117వ జయంతిని కోడూరు మండల బీసీ సంఘం నేతలు ఘనంగా నిర్వహించారు. మెరకగౌడపాలెం వంతెన వద్ద లచ్చన్న చిత్రపటానికి బీసీ సంఘం నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. కొండవీటి సురేష్, అద్దంకి పాండురంగారావు, కాగిత రామారావు, దావు మల్లి, వేముల వెంకటేశ్వరరావు, తిరుపతి వీరాంజనేయులుతోపాటు టిఎస్ఆర్ గ్రూప్ సభ్యులు, బీసీ సంఘ నేతలు పాల్గొన్నారు. **అవనిగడ్డ** : నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గౌతు లచ్చన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ నేతలు నడకుదుటి జనార్ధనరావు, మండలి రామ్మోహనరావు, ఘంటసాల రాజమోహనరావు, అన్నపరెడ్డి వెంకటస్వామి, మేడికొండ విజయ్, షేక్ బాబావలి తదితరులు పాల్గొని లచ్చన్నకు నివాళులర్పించారు. మెగావత్ గోపి, కొండవీటి గోవింద్, ముళ్లపూడి శ్రీనివాసరావు, దామెర్ల సతీష్, బచ్చు రాఘవయ్య, మురలీ, జటావత్ శ్రీను, కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో గౌతు లచ్చన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొల్లూరి వెంకటేశ్వరరావు, మండలి వెంకట్రామ్, యాసం చిట్టిబాబు, నడకుదుటి జనార్ధనరావు, రాజనాల వీరబాబు, బొప్పన భాను, షేక్ నబీ ఘోరి, అన్నపరెడ్డి వెంకటస్వామి, గుడివాక శివరావు తదితరులు పాల్గొన్నారు.



హ్యాపీ జర్నీ..!

స్త్రీ శక్తి పథకానికి మహిళల ఫిదా!

- రూ.2 వేల నుంచి రూ. 6 వేల వరకు లబ్ధి
- విజయవాడ సబర్బన్ పరిధిలో భారీగా మహిళల ప్రయాణాలు
- శనివారం సెలవైనా 36,347 మంది మహిళల ప్రయాణం
- రూ. 15.06 లక్షల రాయితీ లబ్ధి
- అత్యధికంగా గవర్నర్‌పేట - 2, ఇబ్రహీంపట్నం డిపోల్లో ప్రయాణాలు
- ఆంధ్రజ్యోతితో మహిళా ఉద్యోగుల అంతరంగం

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఉచిత బస్సు ప్రయాణం కల్పించే 'స్త్రీ శక్తి' పథకం పట్ల మహిళలు ఫిదా అవుతున్నారు. ఉద్యోగాలు, చిరు వ్యాపారాలు చేస్తూ ఉపాధి పొందే వారికి, కార్మికమహిళలకు ఈ పథకం ఎంతగానో తోడ్పాటునందిస్తోంది. శనివారం సెలవురోజు అయినప్పటికీ మహిళలు భారీగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు మొత్తం 36,347 మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. వీరికి ప్రభుత్వం తరపున రూ. 15.06 లక్షల రాయితీ లబ్ధి జరిగింది. విజయవాడ సబర్బన్ పరిధిలో అత్యధికంగా గవర్నర్‌పేట-2, ఇబ్రహీంపట్నం డిపోల పరిధిలో మహిళలు ప్రయాణాలు చేశారు. ఇబ్రహీంపట్నం డిపో పరిధిలోని బస్సుల్లో 7,869 మంది మహిళలు ప్రయాణించారు. ఈ డిపోతో సమానంగా గవర్నర్ పేట-2 డిపో పరిధిలోనూ 7,869 మంది ప్రయాణికులు ప్రయాణించారు. రెండో అత్యధికంగా విద్యాధరపురం బస్ డిపో పరిధిలో 7,793 మంది మహిళలు ప్రయాణించారు. 3వ అత్యధికంగా గవర్నర్‌పేట-1 డిపో పరిధిలో 6,666 మంది ప్రయాణికులు ప్రయాణించారు. ఈ 4 డిపో లు విజయవాడ సబర్బన్ (మెగా సిటీ విలీన ప్రతిపాదిత ప్రాంతాల పరిధి)లో రాకపోకలు సాగిస్తుంటాయి.

మధ్యతరగతి వర్గానికి ఊరట

పార్వతి, భవానీపురం



ప్రభుత్వం తెచ్చిన స్త్రీశక్తి పథకం మధ్య తరగతి వర్గానికి ఊరటగా ఉంది. ఆయా కుటుంబాల్లోని ఇద్దరి బస్సు ప్రయాణానికి నెలకు రూ.3 వేల నుంచి రూ.4వేలు ఖర్చవుతోంది. అదే ఆటోలో అయితే ఇంకా ఎక్కువే. ప్రభుత్వం తెచ్చిన ఈ పథకంతో ఆ మొత్తం చన్నీళ్లకు వేడినీళ్లు తోడైనట్టు అవుతోంది.

మా కుటుంబానికి రూ. 5 వేలు లబ్ధి

సిగిరిశెట్టి మల్లీశ్వరి, పటమట



మాది మధ్యతరగతి కుటుంబం. నా భర్త ఓ చిన్న కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. నేను కూడా చిరుద్యోగం చేస్తున్నా. ఇంట్లో ముగ్గురం మహిళలం ఉన్నాం. ఉచిత బస్సు పథకం వల్ల నెలకు కనీసం రూ.5వేలైనా మిగులుతుంది. ఆర్థిక భరోసానిచ్చే ఇలాంటి పథకాలిస్తున్న సీఎంకు ధన్యవాదాలు.

సర్వీసులు పెంచాలి

చావలి మరియమ్మ, గుణదల



మా ఇంట్లో ముగ్గురు మహిళలం ఉన్నాం. అందరం కష్టపడేవాళ్లమే. ఈ పథకంతో మా ఇంట్లో కనీసం నెలకు రూ.6వేలకు పైగా మిగులుతుంది. ఈ డబ్బు ఇంటి అద్దెకు, ఇంకా ఇతర ఏ అవసరానికైనా ఉపయోగపడతాయి. సర్వీసులు కూడా పెంచితే ఈ పథకం మరింత ఆదరణ పొందుతుంది.

తలరాత మార్చాల్సిన అవసరం లేదు

దుప్పలపూడి తులశమ్మ, వన్‌టౌన్

ఇంట్లో పనిచేసేవాళ్లం ఇద్దరం ఆడవాళ్లం. మా ఇద్దరికీ నెలకు కనీసం రూ.6వేలు చార్జీలకే అవుతాయి. ప్రభుత్వం తెచ్చిన ఈ పథకంతో ఈ డబ్బు మిగులుతుంది. ఈ డబ్బుతో తలరాతలు మారకపోయినా కనీసం చిన్నచిన్న అవసరాలైనా తీర్చుకోగలం. పనిచేసుకునేవారు. విద్యార్థులకు బస్సులు సమయానికి వస్తే చాలా ఉపయోగంగా ఉంటుంది. లేకపోతే ఈ పథకాన్ని చాలామంది ఉపయోగించుకోలేరు.



బందరు బస్టాండ్‌లో మహిళల సందడి

మచిలీపట్నం టౌన్: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా ఉచిత బస్సు ప్రయాణ పథకానికి మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోంది. మచిలీపట్నం బస్టాండ్‌లో మహిళా ప్రయాణికులు ఎక్కువగా కనబడుతున్నారు. మగవారిని తోసుకుని మహిళలు బస్సు ఎక్కుతున్నారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నానికి వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున వస్తున్నారు.

చంద్రబాబు హామీని నిలబెట్టుకున్నారు

దుర్గ, చోరంపూడి



ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చినహామీ నిలబెట్టుకున్నారు. చోరంపూడి నుంచి ఉచితంగా బస్సు ఎక్కి బందరు వస్తున్నా. ఆసుపత్రిలోని బంధువులకు సేవలందిస్తున్నా. కూటమి ప్రభుత్వానికి మహిళలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ పథకం వల్ల మహిళల ఆదాయం సమకూరుతోంది. ఆర్థిక భారం తగ్గుతుంది.

నెలకు రూ.2వేలు మిగులుతాయి

పోలగాని రమ్యచంద్రిక, విద్యార్థి, పెదగొన్నూరు



నేను బస్‌పాస్‌పై కాలేజీకి వెళుతుంటా. పెడన కాలేజీలో చదువుకుంటున్నా. పెదగొన్నూరు నుంచి పెడన కాలేజీకి ఇప్పటి వరకు బసు పాస్‌పై వస్తున్నా. బస్సులు ఫ్రీ కావడంతో ఇక నుంచి నాకు నెలకు రూ.2 వేలు మిగులుతాయి. విద్యార్థులందరూ చంద్రబాబుకు రుణపడి ఉంటాం. అందరం ఎంతో హ్యాపీగా ఫీలవుతున్నాం.



కొండవీటి వాగును పరిశీలిస్తున్న ఏడీసీ ఎండీ లక్ష్మీ పార్థసారథి

వాగునీటిని కృష్ణానదిలోకి పంపాలి

- ఏడీసీ ఎండీ లక్ష్మీ పార్థసారథి

కలెక్టరేట్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కొండవీటి వాగులో పై ఎత్తు నుంచి వస్తున్న నీటిని కృష్ణానదిలోనికి వేగంగా పంపించే పనులను ముమ్మరంగా చేపట్టాలని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డీ లక్ష్మీపార్థసారథి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఈ-10, ఈ-14 రోడ్ల మధ్య ఉన్న 5 కల్వర్టులను తెరిచి నీటిని దిగువకు పంపిస్తున్న పనులను ఆమె శనివారం పరిశీలించారు. కురగల్లు వద్ద ఎన్-6 (పశ్చిమ బైపాస్) వద్ద వున్న 3 స్పాన్లలో ఉన్న మట్టి, దాని బ్రిడ్జి కింద ఉన్న అడ్డుకట్టలను వెంటనే తొలగించేందుకు ఎక్స్‌కవేటర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులను ఆదేశించారు. కొండవీటి వాగులో నీటిని కృష్ణానదిలోనికి పంపించే ప్రక్రియ శరవేగంగా జరిపేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన మేరకు యంత్రాలను ఏర్పాటు చేయాలని ఏడీసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడీసీ చీఫ్ ఇంజినీర్లు ఆర్ గోపాలకృష్ణారెడ్డి, సీహెచ్ ధనుంజయ, ఎస్ఈ నరసింహామూర్తి, ఈఈలు కే బసవేశ్వరరావు, వైకుంఠరావు ఉన్నారు.

రైతుల అభివృద్ధికి కృషి చేయాలి

- కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్‌కు చంద్రబాబు సూచన

హనుమాన్‌జంక్షన్ రూరల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కృష్ణామిల్క్ యూనియన్ కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించినట్టు ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. సీఎం చంద్రబాబును శనివారం ఉదయం మర్యాదపూర్వకంగా సెక్రటేరియట్‌లో కలిసిన చలసాని సీతారామ, లక్ష్మణ సమేత దాసాంజనేయస్వామి చిత్రపటాన్ని అందజేశారు. అత్యాధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ కామధేను (పాలఫ్యాక్టరీ)ను సందర్శించాలని ఆహ్వానించారు. పాడి పరిశ్రమ ప్రోత్సాహానికి కృష్ణామిల్క్ యూనియన్ ద్వారా అందిస్తున్న సహకారం, సంక్షేమ పథకాల గురించి సీఎంకు వివరించినట్టు ఛైర్మన్ చలసాని తెలిపారు.

నవరాత్రి ఉత్సవాలకు సహకరించండి

వినాయకచవితి ఉత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సంబంధిత శాఖల సమన్వయంతో సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇచ్చేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. అందరి సహకారంతో ప్రజలు గణేశ్ ఉత్సవాలు నిర్వహించుకునేలా చూస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చినట్టు తెలిపారు.



సీఎం చంద్రబాబుకు చిత్రపటాన్ని అందజేస్తున్న చలసాని ఆంజనేయులు.

ఉమ్మడి కృష్ణాజిల్లాలో సామూహిక గోకులాలు

విజయవాడ సిటీ: సీఎం చంద్రబాబు పీ4 స్ఫూర్తితో ఉమ్మడి కృష్ణాజిల్లాలో 45కు పైగా సామూహిక గోకులం షెడ్ల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రకటించారు. మన పాలు-మన ఆరోగ్యం అనే నినాదంతో కృష్ణా మిల్క్ యూనియన్ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు పేర్కొన్నారు. పశుపోషణ చేయాలనే ఆసక్తి ఉండి, ఆర్థిక ఇబ్బందులు కారణంగా పశుపోషణకు దూరంగా ఉంటున్న వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని, ఆయా ప్రాంతాల్లో సామూహిక గోకులం షెడ్లను నిర్మించి వాటికి అందుబాటులోనే సూపర్ నేపియర్, హెడ్జ్ లూసర్న్ తదితర బహుళజాతి పశుగ్రాసాన్ని పెంచి అందిస్తామని వెల్లడించారు. దీని ద్వారా పశుపోషకులకు దాణా ఖర్చు తగ్గి, పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్ ప్రోత్సాహంతో ఇటీవలే నందిగామ మండలంలోని మునగచర్ల గ్రామంలో 22 మందికి ఒక్కొక్కరికి ఒక్కో గేదె ను మంజూరు చేశామన్నారు. వీరికి అనుకూలంగా దగ్గరలో చంద్రన్న సామూహిక గోకులం పేరుతో సామూహిక గోకులం షెడ్డును నిర్మించి ఇచ్చామన్నారు. సీఎం చంద్రబాబు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రోద్బలంతో నిర్వహించామని, రానున్న రోజుల్లో మరిన్ని గోకులం షెడ్లను అందుబాటులోకి తీస్తామన్నారు.



మునగచర్లలో ఏర్పాటు చేసిన సామూహిక గోకులం షెడ్డు



హెచ్ ముత్యాలంపాడు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న బుడమేరుపై లో లెవల్ చప్టా, శిథిలమైన వంతెనపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలు

బుడమేరు కష్టాలకు చెక్ పెట్టాలి

- హై లెవల్ వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత యత్నాలు

జి.కొండూరు, ఆంధ్రజ్యోతి: కేజీవై రోడ్డులో హెచ్ ముత్యాలంపాడు వద్ద బుడమేరుపై హై లెవల్ వంతెన నిర్మాణం కల సాకారం కోసం మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చేస్తున్న కృషి ఫలించాలని నియోజకవర్గ ప్రజలతో పాటు ఆ వంతెనపై రాకపోకలు సాగించే వాహనచోదకులు కోరుకుంటున్నారు. చాలా ప్రమాదకర పరిస్థితుల్లో వాహనచోదకులు బుడమేరును దాటుతున్నారు. ఒకపక్క సగం కూలిన వంతెన, మరో పక్క వరద వస్తే ప్రమాదాల బారిన పడే లో లెవల్ చప్టాపై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగించాల్సి వస్తుంది. ఈ సమస్య దశాబ్దాల నుంచి ఉన్నా ఇటీవల ఎక్కువైంది. బుడమేరు వరదలకు గతంలో ఉన్న పాత వంతెన సగానికి పైగా కుంగిపోయి నేలను ఆనుకొని ఉంది. దీంతో గత వైసీపీ ప్రభుత్వం నిధులివ్వకున్నా అప్పట్లో మైలవరం ఎమ్మెల్యేగా వైసీపీ తరపున ఉన్న వసంత వెంకట కృష్ణప్రసాద్ స్పందించి ప్రభుత్వంలో పోరాడి నిధులు సాధించి కుంగిన వంతెన సమీపంలో లో లెవల్ చప్టా ఏర్పాటు చేయించారు. ప్రస్తుతం లారీలు, టిప్పర్లు, స్కూల్ బస్సులు రాకపోకలకు దానిపైనే సాగిస్తున్నాయి. కార్లు, ద్విచక్ర వాహనాలు కుంగిన పాత వంతెనపై రాకపోకలు సాగిస్తున్నాయి. అనుకోని విధంగా ఏదైనా ప్రమాదం జరగక ముందే ఇక్కడ హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

లోకేశ్‌కు సమస్య వివరణ

ఇటీవల మంత్రి నారా లోకేశ్‌ను మైలవరం ఎమ్మెల్యే కలిసి ఇక్కడ హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.10 కోట్లు ఇవ్వాలని విన్నవించారు. స్పందించిన లోకేశ్ త్వరలో సమస్యకు పరిష్కారం చూస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చినట్టు తెలిసింది. సాధ్యమైనంత త్వరగా నిధులు ఇప్పిస్తే మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పెరిగిన అంచనా విలువ

గత వైసీపీ ప్రభుత్వం ఈ వంతెన గురించి పట్టించుకోలేదు. 2019-20 కాలంలో వంతెన నిర్మాణం చేపట్టి ఉంటే రూ.6కోట్లతో వంతెన నిర్మాణం పూర్తయి ఉండేది. వైసీపీ పాపం ఇప్పుడు వాహనచోదకులకు, ప్రజలకు శాపంగా తయారైంది. హైలెవల్ వంతెన నిర్మాణం అంచనా వ్యయం కాస్త రూ.10 కోట్లకు చేరింది. కూటమి సర్కార్ కూడా ఆలస్యం చేస్తే అంచనా వ్యయం మరింత పెరిగే అవకాశం ఉంది.

కష్టకాలంలో అండగా ఉన్నవారికి గుర్తింపు

- విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని)



మార్కెట్ యార్డు చైర్మన్ కోగంటి బాబును సత్కరిస్తున్న ఎంపీ చిన్ని, ఎమ్మెల్యేలు సౌమ్య, కొలికపూడి

కంచికచర్ల రూరల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పార్టీ అధికారంలో లేనప్పుడు కార్యకర్తలకు అండగా నిలబడిన నేతలకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. అంకిత భావంతో పార్టీకి సేవలందించే వారికి గుర్తింపు ఉంటుందని కార్యకర్తలు, నేతలే పార్టీకి దిశానిర్దేశకులని ఆయన పేర్కొన్నారు. శనివారం స్థానిక మార్కెటింగ్ యార్డు లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కంచికచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. వ్యవసాయ కమిటీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి కార్యకర్తను, నేతను పార్టీ గుర్తిస్తోందని, అందుకు నిదర్శనమే కోగంటి బాబు అని అన్నారు సీఎం చంద్రబాబు సైతం కోగంటి బాబును గుర్తించారన్నారు. అందులో భాగంగానే వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవికి బాబును ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. శ్రీ శక్తి పథకంలో భాగంగా ఉచిత బస్సు ఏర్పాటు చేసి ఎన్నికల హామీల్లో మరో హామీని నెరవేర్చారన్నారు. విప్, ఎమ్మెల్యే సౌమ్య తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఐదేళ్లలో ఎన్నడూ చూడని సైకో పాలన చూశామని, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఐదేళ్లలో వెనుకబడిన నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర నాయకత్వం తో పాటు స్థానిక నేతల సహకారంతో ముందుకు వెళుతున్నామన్నారు. దివంగత దేవినేని వెంకట రమణ, తంగిరాల ప్రభాకర్‌రావు స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి పునరంకితమవుతామన్నారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఐదేళ్లలో వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. నియోజక వర్గంలో సైతం అభివృద్ధి కుంటుబడిందన్నారు రైతు సంక్షేమానికి పాలక వర్గం కృషిచేయాలని కోరారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు చెరుకూరు రాజేశ్వరరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ అధ్యక్షుడు కోట వీరబాబు పాల్గొన్నారు. ఎంతో గుర్తింపు ఉన్న నందిగామ నియోజక వర్గంలో పెసర, పత్తి సుబాబుల్ రైతులను ఆదుకునేలా పని చేయాలని కోగంటికి సూచించారు. నియోజకవర్గంలో కోగంటి కుటుంబం ఎనలేని సేవలందించటంతో పాటు కోట్లాది విలువైన భూములను సైతం పార్టీ ప్లైలాన్‌కు సమకూర్చిందని అభినందించారు. అప్పుల పాలవుతున్నా పార్టీకి వెన్నుగా నిలబడి కార్యకర్తలను, నేతలను ఆదుకున్న ఘనత కోగంటి బాబుదేనన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర సమావేశానికి ముందే కోగంటి బాబును అభినందించి వెళ్లారు. తొలుత కంచికచర్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. కంచికచర్ల, వీరులపాడు గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు టీడీపీ కార్యాలయం వరకు చేరుకొన్నారు. అక్కడి నుంచి కోగంటి బాబు ప్రత్యేంగా అలంకరించిన ఎడ్ల బండిపై ఎక్కి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఎడ్ల బండికి ముందు కార్యకర్తలు తప్పెట్లు, మేళతాళాలు, బాణసంచా కాల్చారు. ఎడ్ల బండిపై ఎక్కిన కోగంటి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ ర్యాలీ చెవిటికల్లు రోడ్ సెంటర్, బంక్ సెంటర్ మీదుగా మార్కెట్ యార్డు వరకు సాగింది.

అవనిగడ్డ - కోడూరు ప్రధాన పంటకాలువకు గండి

కోడూరు, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): అవనిగడ్డ - కోడూరు ప్రధాన పంట కాలువకు జయపురం గ్రామం వద్ద మురుగు కాలువలోనీ నీరు పంట కాలువలోకి వచ్చేందుకు రైతులు గండి కొట్టారు. భారీ వర్షానికి వి.కొత్తపాలెం, మాచవరం గ్రామాల సమీపంలోని 2 వేల ఎకరాల్లోని వరి నాట్లు నీటమునిగాయి. ఈ పొలాల్లోని నీరు రత్నకోడు క్యాచ్ డ్రైన్ ద్వారా రత్నకోడు మేజర్ డ్రైన్‌లోకి వెళ్లాల్సి ఉంది. రత్నకోడు మేజర్ డ్రైన్ పొంగి పొర్లటంతో వి.కొత్తపాలెం గ్రామసమీపంలో పంట పొలాలు మునక నుంచి, ముంపు నుంచి బయటపడటం లేదు. ముంపు రక్షణ చర్యల నిమిత్తం జయపురం గ్రామం వద్ద రైతులు పంట కాలువలోకి మురుగునీరు ప్రవహించటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

గౌతు లచ్చన్న సేవలు చిరస్మరణీయం: కలెక్టర్

కలెక్టరేట్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించేందుకు అవిరళ కృషిచేసిన గొప్ప వ్యక్తుల్లో డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న ఒకరని, ఆయన దేశానికందించిన సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లచ్చన్న చిత్రపటానికి కలెక్టర్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంతో పాటు వివిధ ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి గౌతు లచ్చన్న పాటుపడ్డారన్నారు. ఆయన పాటించిన విలువలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందడుగు వేయాలని సూచించారు. మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఇలాంటి గొప్ప కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.



విజయవాడలో సినీనటుడు సుమన్‌కు సత్కారం

ఆటోనగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీనటుడు సుమన్ ఆటోనగర్‌లో శుక్రవారం రాత్రి సందడి చేశారు. ఆటోనగర్ వందడుగుల రోడ్డులోని ఆటో ఎలక్ట్రికల్ అసోసియేషన్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ కలాం సినీ నటుడు సుమన్‌ను శాలువాతో సత్కరించారు. అబ్దుల్ కలాం సినీనటుడు సుమన్‌కు 4 దశాబ్దాలుగా గొప్ప అభిమాని, మిత్రుడు. ఆటోనగర్ వచ్చిన సుమన్‌ను కలిసేందుకు పలువురు కార్మికులు వచ్చారు.

